వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 07, ఆగష్టు 2022 16 పేజీలు

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- సిఎస్ సోమేష్ కుమార్



2వ పేజీలో...

# వ్యాధుల కాలం.. జర భద్రం

### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
### మంచం పడుతున్న ప్రజలు
### జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్న వైద్యులు

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీజనల్ వ్యాధులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వ్యాధుల కాలం.. ఆపై వర్షాలు.. దీంతో ప్రజలు మరింతగా బాధపడుతున్నారు. గత 20 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఇళ్లల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరింది. వరద కారణంగా మొత్తం బురద ఉండడంతో ముంపు ప్రాంతాల ప్రజలు మరింతగా ఇబ్బందులు పడ్డారు. దీనికితోడు సీజనల్ వ్యాధుల కాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



2 లో..



8 లో..

## స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్ సార్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి

జిల్లా వ్యాప్తంగా ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

## వామ్మో ... ఇసుక లారీలు ..!



8వ పేజీలో...

## ఎస్పీ రాత పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

వివరాలు 16వ పేజీలో..



2వ పేజీలో...

## బాపూజీ మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని విద్యార్థులకు చూపించాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:
స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో మహాత్మాగాంధీ చిలన చిత్రాన్ని విద్యార్థులకు చూపించేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని జిల్లాకలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల కమిటీ అధికారులతో మహాత్మాగాంధీ చలనచిత్ర ప్రదర్శన కార్యక్రమంపై సమీక్షించారు. జగనామ జిల్లాకేంద్రంలో మూడు సినిమాహాల్స్

## జాతీయ లోక్ అదాలత్‌కు పోలీస్ శాఖ సహకరించాలి

-జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కే.రాధా దేవి



16 లో..

## వ్యాధుల కాలం.. జర భద్రం

### వణికిస్తున్న విష జ్వరాలు

జిల్లాను విషజ్వరాలు వణికిస్తున్నాయి. వైరల్ ఫీవర్, సీజనల్ వ్యాధులు విజృంభిస్తుండటంతో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరుతున్న జ్వర పీడితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. నిన్నమొన్నటి వరకు కరోనాతో భయాందోళన చెందిన ప్రజలకు తాజాగా మంకీపాక్స్ మరింత దఢ పుట్టిస్తోంది.

గిరిజన గ్రామాల్లో సరైన సర్కారీ వైద్యం అందని ప్రజలు పట్టణ ప్రాంతాలకు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తిస్థాయి సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఏజెన్సీ వాసులు వాపోతున్నారు. దీనికితోడు ఇటీవలే గోదావరి నది ఉగ్రరూపంతో సంభవించిన వరదలతో అతలాకుతలమైన ప్రజలు అంటువ్యాధుల ముంపున పడుతున్నారు.

**– సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి**

వర్షాకాలంలో వచ్చే వ్యాధులు రెండు రకాలుగా ఉంటాయి. ముఖ్యంగా నీటి కాలుష్యం వల్ల, దోమల వల్ల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాధిని మొదట్లోనే గుర్తించి నివారణ చర్యలు తీసుకొని ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. కలుషితమైన నీటిని తాగడం వల్ల కలరా, నీళ్ల విరేచనాలు, కామెర్లు లాంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. వీటన్నింటికీ వివిధ రకాలైన మలినాలు వరద నీటితో కొట్టుకొచ్చి నీటి వనరులతో కలవడం ప్రధానమైన కారణం. దీంతోపాటు ఈ మధ్య మినరల్ వాటర్‌లో కూడా కలుషితం అయ్యే అవకాశం ఉంది. మలినమైన నీరు, మనం సేకరించే కూరగాయలు, పండ్లను కలుషితం చేస్తాయి. ఈగలు కూడా ఎక్కువగా ఆహారాన్ని కలుషి చేస్తుంటాయి. మంచినీటితో పాటు ఆర్వో వాటర్‌ను కూడాబాగా కాచి చల్లార్చిన తరువాతనే తాగాలి. ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కూరగాయలు, పండ్లను వేడినీటితో కడిగి వాటిపై జాలితో తయారు చేసిన మూతలు పెట్టాలి. మంచినీటి బిందెలు, కుండలలో చేతులు ముంచకుండా కాడ గ్లాస్‌లను ఉపయోగించాలి. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు తీసుకోవద్దు.

**– సీజనల్ వ్యాధులకు ప్రధాన కారణం దోమలే...**

దోమల వల్ల డెంగ్యూ, ఫైలేరియా, చికెన్ గున్యా, మెదడువాపు వస్తాయి. అనార్ఫిలెస్ జాతికి చెందిన దోమ వల్ల మలేరియా జ్వరంతో ఉన్న రోగిని కుట్టి అదే దోమ ఆరోగ్యవంతమైన వ్యక్తిని కుట్టినప్పుడు అతనికి కూడా మలేరియా వ్యాపిస్తుంది. చలిజ్వరం, జ్వరం తగ్గిన వెంటనే చెమటలు పట్టడం, వాంతులు, ఒళ్లు నొప్పులు, రక్తహీనత, మూత్రపిండాలు చెడిపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. డెంగ్యూ జ్వరం చికెన్‌గున్యా కంటే ఎక్కువగా ఇంట్లో శక్తిని హరిస్తుంది. పగటిపూట మాత్రమే ఈ దోమ కుడుతుంది. తీవ్ర జ్వరం, శరీరంపై దద్దుర్లు, చర్మం ద్వారా రక్త స్రావం జరుగుతుంది. కండరాలు, కీళ్లనొప్పులు ఎక్కువగా వస్తాయి. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

**– భయాందోళన కలిగిస్తున్న 'మంకీపాక్స్'**

కరోనా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని అనుకుంటున్న ప్రజలకు మరింత భయాందోళన కలిగిస్తుంది మంకీపాక్స్... ఇది ఇంకా మన దేశంలోకి రాలేదని ధీమాగా ఉన్న వారందరికీ ఇప్పుడు తాజాగా వస్తున్న వార్తలు విని భయాందోళన చెందుతున్నారు.

## కేశవపూర్ శివాలయంలో సతీష్ కుమార్ కోలుకోవాలని ప్రత్యేక పూజ చేసిన ఎంపీపీ గ్రామ సర్పంచ్

**ఎల్కతుర్తి, ఆగష్టు 06, ప్రభాతవార్త**

మండలంలోని కేశవాపురం గ్రామంలో శివాలయంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ కరోనా నుంచి కోలుకోవాలని మండల ఎంపీపీ అధ్యక్షురాలు మేకల స్వప్న సుదర్శన్, గ్రామ సర్పంచ్ ఈర కృష్ణవేణి మహేందర్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కరోనా మహమ్మారి నుంచి త్వరగా కోలుకొని ఆయురారోగ్యాలతో ఉండాలని కేశవాపూర్ శివాలయంలో పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉమారెడ్డి ఈర కమలాకర్, సురేష్ రవి, బాలరాజు, రమేష్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

**పోచమ్మమైదానం, ఆగష్టు 06, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వాప్నికుడు, తెలంగాణ జాతిపిత స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 88వ జయంతి సదర్భంగా సీకేఎం కాలేజీ ప్రధాన కూడలిలో 13వ డివిజన్ కార్పోరేటర్ సురేష్ జోషి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ జయశంక్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్పోరేటర్ సురేష్ జోషి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి వేడుకలు రాష్ట్ర వ్యప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. తెలంగాణ సిద్ధాంత కర్తగా ఉద్యమస్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శావ్వతంగా నిలిచిపోయిన మహానీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ఆయన ధృడ సంకల్పాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని తెలంగాణ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ సార్ ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచి తెలంగాణ భావజాల వ్యాప్తికి జీవితాంతం కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సేవలను తెలంగాణ ప్రజలు, భవిష్యత్ తరాలు గుర్తుంచుకునే విధంగా వారి సంకల్ప బలం రాష్ట్ర సాధనకు చేసిన నిర్విరామ కృషి అంచలంచలుగా ఆశయ ఆఓలచనలకు పదును పెడుతూ రాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా మనందరి హృదయాల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, తెలంగాణ దళిత సేవ నాయకులు, డివిజన్ ముఖ్య నాయకులు, తెరాల నాయకులు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

**ధర్మసాగర్, ఆగష్టు 06, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ద్యాసగా జయశంకర్ సార్ నడిపిన పోరాటం స్ఫూర్తిదాయకమని ధర్మసాగర్ టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మునిగాల రాజు అన్నారు. శనివారం మండలంలోని మల్లక్‌పల్లి గ్రామ పంచాయితీ ఆవరణలో తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 88వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుధాకర్, గ్రామ శాఖ అద్యక్షుడు కానూరి రవీందర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**ధర్మసాగర్ మండల కేంద్రంలో...**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద టీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డు సోమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్డు సోమయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళురల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొడ్డు శోభ, కో ఆప్షన్ సభ్యురాలు జుబేదాలాల్ మహమ్మద్, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ కొలిపాక రజిత రమేష్, మండల ఉపాద్యక్షులు రావుల వెంకట్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు కల్లెపు రాజమణి, బైరపాక జోషి, మండల యూత్ అధ్యక్షులుమెరుగురాజిరెడ్డి, చిర్ర రవీందర్ గౌడ్, మాచర్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

**ధర్మసాగర్, ఆగష్టు 06, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి మండల వీఆర్ఏలు తమ సమస్యలపై వినతిపత్రంను సమర్పించారు. వీఆర్ఏలనిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకోగా శనివారం జయశంక్ సార్ జయంతి సందర్భంగా వీఆర్ఏలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గుండు రాజ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో వీఆర్ఏలందరంచురుగ్గా పాల్గొన్నామని గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటాలను సీఎం అమలు చేయకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా తమ సమస్యల పరిష్కారానికి సీఎం చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల కొండ కుమారస్వామి పెసరు శ్రీనివాస్, కొలిపాక రాజ్ కుమార్, ములుగు సాంబరాజు, ఎండీ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర భారత వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

ఆగస్టు 8 నుండి 22 వరకు జరుగు స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ సోమేష్ కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సోమేష్ కుమార్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంలో పండుగ వాతావరణంలో ఘనంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలను నిర్వహించాలని సిఎం కేసీఆర్ నిర్ణయించారని జిల్లా యంత్రాంగం షెడ్యూల్ ప్రకారం వేడుకలు ఘనంగా జరిగేటట్లు చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 563 సినిమా థియేటర్లలో పిల్లల కోసం ప్రత్యేకంగా ఉదయం 10 గంటలకు గాంధీ చిత్ర ప్రదర్శన జరుగుతుందని, 6 నుంచి 10వ తరగతి చదివే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని ప్రతి విద్యార్థినీ విద్యార్థులు సినిమా చూసేందుకు ఏర్పాటు చేయాలన్నారు. ఆగస్టు 8న నిర్వహించే ప్రారంభ కార్యక్రమానికి జిల్లా నుండి జెడ్పీటీసీ, ఎంపీపీలు, రైతుబంధు సమితి నాయకులు, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సినిమా థియేటర్ గాంధీ సినిమా శాటిలైట్ లింక్ రేపటివరకు డౌన్‌లోడ్ చేసుకోవాలని దీనిని ప్రతి మండల తహశీల్దార్, ఎస్‌హెచ్‌వోలు ధృవీకరించాలని మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ తెలిపారు. ఈ నెల 12న ప్రతి సిటికేబుల్ ఛానల్‌లో దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలను టెలికాస్ట్ చేయాలని వీటికి సంబంధించిన లింకులను డిపిఆర్‌వోల ద్వారా అందిస్తామన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ మున్సిపల్ కమీషనర్ ప్రావీణ్య, డీఆర్‌వో వాసుచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ మహాత్మాగాంధీ చలన చిత్రాన్ని విద్యార్థులకు చూపించాలి

(మొదటి పేజీ తరువాయి..)

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఒకటి, పాలకుర్తిలో ఒకటి సినిమాహాళ్లు ఉన్నాయని, మొత్తం ఐదు హాల్స్‌లో మహాత్మాగాంధీ చలనచిత్రం ప్రదర్శింపచేస్తున్నందున 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు తిలకించేందుకు సినిమాహాల్స్ వరకు స్కూల్ బస్సులను ఏర్పాటు చేయాలని, బస్సుల సామర్థ్యన్ని పరిశీలించాలని ఆర్‌టీఏ అధికారిని ఆదేశించారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులు ఇంటికి చేరేవరకు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్‌చెప్పారు. చిన్నపెండ్యాల ప్రభుత్వ పాటశాలకు బస్సు ఏర్పాటుచేయాలన్నారు. సినిమాహాల్స్ శానిటైజర్ చేయించాలని, అలాగే విద్యార్థులకుకూడా శానిటైజర్ చేస్తూ మాస్కులు పంపిణీ చేయాలని ఆదేశించారు. అవసరమైతే వైద్యశిబిరాలు ఏర్పాటుచేయాలని వైద్యశాఖ అధికారిని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ అధికారులు శానిటేషన్‌కు చర్యలు తీసుకోవాలని, గ్రామపంచాయతీలలో పంచాయతీ సెక్రటరీలు శానిటేషన్‌పై దృష్టిపెట్టాలన్నారు. అనంతరం ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో ముందస్తుగా గజ ఈతగాళ్లను ఎంపిక చేసి 20మందిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వాగులు వంకలు పొంగి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని, నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు అత్యవసర పనులపై కల్వర్టు దాటేటప్పుడు గజ ఈతగాళ్లను తాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎటువంటి ఆస్తినష్టం ప్రాణనష్టం జరగరాదన్నారు. సమావేశంలో డీసీపీ సీతారాం, అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, జిల్లా అధికారులు, సినిమా థియేటర్ యజమానులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశు సంపద పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి పరిధిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ద్వారా పశుమిత్ర, డ్వాక్రా మహిళలకు, పశువుల ప్రాథమిక చికిత్సపై శనివారం హైద్రాబాద్ జరిగిన అవగాహణ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందే ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ముగింపు కార్యక్రమ శిక్షణానంతరం వారికి కిట్లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులు, గొర్రెలు, మేకలు వంటి సంపద గ్రామీణ ప్రజలకు అత్యంత కీలకమైన జీవనోపాధి గల ఆదాయ వనరులని, రాష్ట్రంలో



పశు, గొర్రెలు, మేకలు, కోళ్ల వంటి సంపదకు కొదువలేదని వాటిపై అవగాహన కల్పించటమే ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు ఈ సంపదపైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. అయితే పేద రైతులు తాము ఆశించిన స్థాయి ఫలితాలు, లాభాలను వీటిద్వారా పొందలేకపోతున్నారన్నారు. పశుపోషణలో మెళుకువలు అవగాహన కల్పించటానికే సెర్ప్, డ్వాక్రా మహిళలకు శిక్షణను అందిస్తున్నదన్నారు. పశువుల, గొర్రెల వ్యాధుల నివారణలో పశుపోషణలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతుల ద్వారా అవగాహణ కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా॥ హరికృష్ణ, శిక్షణ పొందిన 60 మంది డ్వాక్రా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

-ఎమ్మెల్యే ఆరూరి రమేష్

-మండల కేంద్రంలోనే ఎంపీడీఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి

-విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఏఈఓనే సస్పెండ్ చేయాలి

-హన్మకొండలో మండల సర్వసభ్య సమావేశం



**ఐనవోలు, ఆగష్టు 06, ప్రభాతవార్త**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ఐనవోలుమండలాన్ని ఆదర్శంగా ముందుకు తీసుకెళ్లాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. శనివారం హన్మఒండ లోని వడ్డేపల్లిలో ఎంపీపీ మార్నేని మధుమతి రవీందర్ రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 92.1% భూములు పట్టా పాస్ పుస్తకాల డిజిటలైజేషన్ చేసి జిల్లాలోనే మండలం రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మండలంలో 92 చెరువులు కుంటలుండగా 52చెరవులకు మాత్రమే 30 డీపీల ద్వారా సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని దేవాదుల డీఈ చెప్పారు. మండల కేంద్రంలో మిషన్ భగీరథ నీటి సమస్య ఉందని ఎంపీటీసీ కొత్తూరి కల్పన సర్పంచ్ జన్ను కుమారస్వామిలు ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు డీఈ సునీత, ఏఈ రవీందర్‌ను ప్రశ్నించారు. గ్రామాల్లో ఇనుప స్థంబాల తొలగింపు మిడిల్ పోల్స్‌తో పాటు తదితర విద్యుత్ సమస్యలు పరిష్కారం కాలేదని పంతిని ఎంపీటీసీ బోయినపల్లి సోమేశ్వర్‌రావుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేశారు. చేసిన పనులకు సరైన సమయానికి ఎంబి రికారునడ చేయాలని ఎమ్మెలేనయ రమేష్ దృష్టికి తీసుకురాగా పీఆర్ ఏఈ భార్గవి సరైన సమయానికే రికార్డు చేసినట్లు ప్రస్తావించడంతో మీరు చెప్పిన టైంకి రికార్డుచేస్తే తమ సర్పంచ్ పదవికీ రాజీనామా చేస్తానని ముల్కలగూడెం సర్పంచ్ బండి పర్వతాలు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయాన్ని మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని అంతవరకు తాత్కాలికంగా మండల పరిషత్ కార్యకలాపాలను ఎమ్మార్సీ భవనంలో జరిగేలా ఏకగ్రీవ తీర్మాణం చేశారు. విదుల్లో నిర్లక్ష్యం వ్యవహరించిన కొండపర్తి ఈఓ బాలరాజును సస్పెండ్ చేయాలని ఏకగ్రీవ తీర్మాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 15నుంచి 57 సంవత్సరాలు నిండిన వారితో పాటు పెన్షన్ లబ్ధిదారులకు కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రజల మనసును చూరగొనే విధంగా పనిచేయాలని సర్పంచ్‌లకు సూచించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, జిఆల్ల కో ఆప్షన్ మెంబర్ ఉస్మాన్ అలీ, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, తహశీల్దార్ రాజేష్, ఎంపీడీఓ వెంకటరమణ, ఎంపీటీసీలు సర్పంచ్‌లు అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## భూమి పట్టా చేసుకున్నారు..

భూమి ఇప్పించాలని తహశీల్దార్‌కు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



**ఎల్కతుర్తి, ఆగష్టు 06, ప్రభాతవార్త**

మండలంలోని భావుపేట గ్రామానికి చెందిన దళితుల భూమి సర్వే నెం. 548 బై 5 ఇండ్ల మధ్యలో ఉన్నటువంటి స్థలమును నాన్ అగ్రికల్చర్ భూమిని అగ్రికల్చర్ భూమిగా నమోదు చేసుకొని ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆవేదన తెలియజేశారు. భావుపేట శివారులోఉన్న పోలాట్ పల్లి గ్రామస్థులైన పొలాటి నాగేశ్వర్ రావు పొలాటి కిషన్ రావు తండ్రి నర్సింగరావు గుజ్జుల వెంకటేశ్వర్‌రావు తండ్రి నర్సయ్య అనువారు దళితుల భూమిని కబ్జా చేసి బందెల రాధ కొంగరి పుష్ప అక్కచెలెళ్ల కాగావీరి చిచ్చుపెట్టి కొంగారి రాధా పుష్ప దగ్గర భూమి కొన్నట్లుగా నటించి భూమి లాక్కున్నారు. బందెల రాధ భర్త జ్ఞానేందర్ తెలుసుకొని ఇట్టి విషయంపై స్థానిక పోలీస్టేషన్‌లో తహశీల్దార్ కార్యాలయంలో పిటీషన్ ఇస్తున్నట్లు వారు తెలిపారు. నేను మోకా మీద ఉన్నప్పటికీ ఎన్నో ఏండ్లనుంచి మా భూమినీ సేద్యం చేస్తున్న నీ బాధితురాలు రాధా జ్ఞానేందర్ అన్నారు.

## నమ్మించాడు..నట్టేటా ముంచాడు..!

గర్భవతిని చేసి సంబంధం లేదంటున్న సర్పంచ్‌భర్త..!!

**జనగామ, ఆగస్టు6, ప్రభాతవార్త:**

మాయమాటలు చెప్పి నమ్మించి నట్టేటా ముంచాడని ఓ మహిళ జనగామ పోలీసులకు ఫిర్యాదుచేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. బాధిత మహిళ పిర్యాదు చేసినవివారాల ప్రకారం.. జనగామ మండలం ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన మహిళను గ్రామసర్పంచ్ భర్త అయిన వంగాల శంకర్ ఎనిమిది నెలల క్రితం పెళ్లిచేసుకుంటానని నమ్మించి గర్భవతిని చేసి మాయమాటలుచెప్పి అబార్షన్ చేయించాడని, తిరిగి రెండవసారి కూడా ఆరునెలల వరకు జాగ్రత్తగా తానే చూసుకుని హన్మకొండకు తీసుకుని వెళ్లి స్కానింగ్ చేయించిన అనంతరం ఆడపిల్ల అని తెలిసి అబార్షన్ చేయించుకోమని లేకపోతే తనకు ఎలాంటి సంబంధం లేదని ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో అని బెదిరిస్తున్నాడని శనివారం బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.తనకు ఎవరూ లేరని తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరుతుంది.

## కుటుంబ కలహాలతో వ్యక్తి హత్య

కేయూసీ ఇన్స్పెక్టర్ పి.దయాకర్

**వరంగల్ క్రైమ్, ఆగష్టు 06, ప్రభాతవార్త**



కుటుంబ కలహాలతో కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఉద్యోగి హత్యకు గురైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.ఈ హత్యకు సంబంధించి వివరాలు కేయూసి ఇన్స్పెక్టర్ పి.దయాకర్ వెల్లడిస్తూ పోలీస్టేషన్ పరిధిలోని గోపాల్‌పూర్‌లో నివసిస్తున్న పదవీ విరమణ చేసిన కాకతీయ యూనిరవ్సిటీ పొలిటికల్ సైన్స్ ప్రొఫెసర్ టి.కృష్ణ కాంత్ హత్యకు గురైయ్యాడన్నారు. గత 4 సంవల్సరాల నుంచి భార్యభర్తలు విడిగా ఉంటూన్నరని, అతని భార్య కదారి లలిత కుమారి పదునైన ఆయుధంతో కొట్టి చంపడం జరిగిందని తెలిపారు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణంగా కనిపించాయని పోలీసుల ప్రాథమిక ధర్యాప్తులో తేలిందన్నారు. పూర్తి వివరాలు ధర్యాప్తు తర్వాత తెలుస్తాయని మృతునికి ఇద్దరు కుమార్తెలున్నారని అన్నారు.

## నిరసన తెలుపుతున్న ప్రభుత్వానికి పట్టింపు లేదు

**చెన్నారావుపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త**



న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలంటూ వీఆర్‌ఏలు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఏఐఎఫ్‌డివై రాష్ట్ర కమిటీ సభ్యులు పోలెపెల్లి శ్యామ్‌సుందర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు వీఆర్‌ఏలు చేపట్టిన సమ్మెకు అఖిల భారత ప్రజాతంత్ర సమాఖ్య శనివారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్‌ఏలపై రోజు రోజుకు పనిభారం పెరుగుతున్నా ప్రభుత్వం మాత్రం తగిన వేతనాలు అందించడం లేదన్నారు. గ్రామాల్లో రెవిన్యూ సేవలు అందిస్తున్నప్పటికి సమస్యలు పట్టించుకోక పోవడం సరికాదన్నారు. సమాన పనికి సమాన వేతనం అందిస్తామన్న ముఖ్యమంత్రి మాటలకే పరిమితం అయ్యాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు పిలిచి డిమాండ్లు నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాలు ఉదృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇకెవైసి దరఖాస్తుకు 31 గడువు

**చెన్నారావుపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త**

ఈ నెల 31 తేది వరకు ఈకేవైసి గడువు ముగిసిన మళ్లి ప్రభుత్వ పీఎంకిసాన్‌కి సంబందించి ఇకెవైసి గడువు పెంపు చేయడం జరిగింది ఈ గడువు ఇంకా పొడిగింపు జరుగదు, ఈ గడువు ఆగస్టు 15 వరకు మాత్రమే. ఇప్పటికీ మన చెన్నారావుపేట మండల పరిధిలోని మొత్తం 5384 మందికి గాను ఇంకా 1573 మంది రైతులు పీఎం కిసాన్ ఇకెవైసి చేయించుకోవాలలి. ఈ 1573 మంది ఈ గడువులోపు మీ దగ్గరలోని మీ సేవాకేంద్రాన్ని కానీ, ఏఈవోను కానీ రైతు వేదికలో కలిసి ఇకెవైసిని పూర్తి చేసుకోవాలన్నారు. లేని యెడల వచ్చే సారి పడే డబ్బులు జమ కావు కాబట్టి ఈ మిగిలిన రైతులందరు తప్పకుండా ఈ కెవైసి చేయించుకోవాలన్నారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ధర్మం

**బచ్చన్నపేట, ఆగస్టు6, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్న సాటివారిని ఆదుకోవడం ఆపధర్మం అని, మానవత్వానికి నిదర్శనంగా పడమటికేశ్వాపూర్ గ్రామ యువసర్పంచ్ గిద్దెల రమేష్ నిలిచారని ఎస్ఐ సృజన్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్‌ను శనివారం బచ్చన్నపేట ఎస్ఐ సృజన్‌కుమార్ శాలువాకప్పి సత్కరించారు. కొలనుపాక వాగువద్ద మహిళ టీచర్ ద్విచక్ర వాహనంతో వాగులో కొట్టుకపోతుండడం గమనించిన సర్పంచ్ ప్రాణాలకు తెగించి ఆమెను కాపాడారు. ఈవిషయం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యింది. ఈసందర్భంగా సర్పంచ్ మానవత్వంపట్ల అభినందిస్తు ఎస్ఐ సృజన్‌కుమార్‌తోపాటు గ్రామస్తులు రమేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో చల్లసంతోష్‌రెడ్డి, వేముల మహదేవ్, వేముల నాగరాజు,జహంగిర్, రాజు, ఎలికట్టె సత్తయ్య, రాములు, ఉప్పలయ్య, రమేష్ పాల్గొన్నారు.

## చుండూరు మృత వీరులకు ఘన నివాళి



**నర్సంపేట, ఆగష్టు 6, భ్రాతవార్త**

చుండూరు మృత వీరులకు ఘన నివాళి మహాజన సోషలిస్ట్ పార్టీ దళిత బలహీన వర్గాల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలి.15వ రోజు రిలే నిరాహార దీక్షలకు గిరిజన రత్న తెలంగాణ శ్రీనివాస్‌నాయక్ దళితర్న కల్లెపల్లి ప్రణయ్‌దీప్ మహాజన సోషలిస్టు పార్టీ నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జి అందె రవిలు పాల్గొని మాట్లాడుతూ జోహార్ చుండూరు మృతవీరుల ఘన నివాళి పార్లమెంట్ సమావేశాలలోని ఎస్సీ వర్గీకరణ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రయంలో ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామార్ధ్యాన్ని పెంపొందించాలి

**దుగ్గొండి, ఆగష్టు 6, ప్రభాతవార్త**

విద్యార్థుల సామార్ధ్యన్ని పెంపొందించాలని మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హస్కూల్‌లో తొలిమెట్టు రెండో విడుత ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి వెళ్లి పాఠాలు బోధించాలన్నారు. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా పాఠశాలకు వస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ప్రవీన్‌కుమార్, శ్రీనివాస్, నర్సింహులు, కైలాషంలు పాల్గొన్నారు.

## బాంసేఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**పాలకుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త:**

ఈనెల 14న హన్మకొండలో జరిగే బాంసేఫ్ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బాంసేఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో బాంసేఫ్ 9వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌టీల జనాభా ప్రాతిపదికన పదిశాతం రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. హన్మకొండలో జరిగే రాష్ట్ర మహాసభలకు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు డాక్టర్ నరేందర్ పవర్,బాంసేఫ్ ప్రచారక్ దేవరాయ సాయిలు, జె.బాలునాయక్, రవీందర్ పవార్, డి.బాలు అంగిడి రాంచందర్, దేవసాని అంజయ్య, అంగిడి కృష్ణ, రమేష్‌నాయక్, కుమార్ పాల్గొన్నారు.




## వీఆర్ఏల సమ్మెకు 13వ రోజు పలువురి మద్దతు



**పరకాల, ఆగస్టు 6,ప్రభాతవార్త**

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం వీఆర్ఏలు చేపట్టిన నిరవదిక సమ్మె శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా తొలుత ప్రొఫేసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఇదిలా సమ్మె చేస్తున్న వీఆర్ఏలకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఉపాధ ్యక్షుడు హాజరై ద్దతు తెలిపారు. అలాగే నాగారం గ్రాఆనికి చెందిన పూజారి అశోక్‌గౌడ్ బృందం కళాకారుల సైతం అధికారుల సైతం తమ మద్దతు ప్రకటించారు. కాగా ప్రభుత్వం ప్రకటించి జీవోను వెంటనే అమలు చేయాలని పరకాల మండలం వీఆర్ఏలు జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అర్హులైనవారికి పదోన్నతి కల్పించాలని 55 సంవత్సరావు దాటిన వారి కుటుంబీకులకు ఉద్యోగాలు కల్పించాలని స్పష్టం చేశారు. సమ్మెలో సంఘం చైర్మన్ సూర రాజు, కో చైర్మన్ పూట్ల స్వాతి, ప్రధానకార్యదర్శి అల్లె చిన్న రాజు, కన్వీనర్ ఎన్ను అశోక్, అరుణాదేవి, గడ్డం శైలజ సభ్యులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎంఆర్‌పిఎస్ దీక్షలు



**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ఎంఆర్ఫిఎస్ నిరసన దీక్ష శనివారం మూడవ రోజు మున్సిపల్ కార్యాలయం ఎదుట కొనసాగించారు. ఈ కార్యక్రమం ఏకు శంకర్ బొచ్చు అనంత్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ మండల ఇంచార్జి గోనెల రమేష్ మాట్లాడుతూ బిజెపి నేతలు మాదిగలపై వ్యవహరిస్తున్న తీరు, ఓటు బ్యాంక్ రాజకీయాలను ఎండగట్టారు. మాదిగలు నిర్వహించే చిన్న స్థాయి సభల నుంచి మహాసభల్లో కేంద్ర మంత్రుల స్థాయిలో పాల్గొని వర్గీకరణకు తాము అనుకూలమని చెప్పారని తెలిపారు. బిజెపి మెనిఫెస్టోలో 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగలను మోసం చేస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టకపోతే ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో బిజెపి నాయకుల ఇండ్లు ముట్టడి చేసి వారి ఇంటి ముందు దండోరా డప్పు మోగిస్తామని హెచ్చరించారు. ఈ దీక్షా శిబిరంలో బొజ్జ హేమంత్, రాహుల్, వరుణ్, నవీన్, మధు, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నగౌడ్ జయంతిపై ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం

**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పరకాల మున్సిపల్ 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదే రఘుపతిగౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ జయంతి వేడుకలు అధికారికంగా గత ప్రభుత్వాలు జరుపలేదని ప్రస్తుత తెరాస ప్రభుత్వం అధికారికంగా గత ప్రభుత్వాలు జరుపలేదని ప్రస్తుత తెరాస ప్రభుత్వం అధికారికంగా జరపాలని ఆదేశాల్చి గతంలో ఎన్నడూలే విధంగా వేడుకలు నిర్వహణ కోసం పది లక్షల రూపాయలు కేటాయిస్తూ జీవో జారి చేయడం హర్షనీయమన్నారు. సర్కారు ఈ నిర్ణయం తీసుకునేందుకు సహకరించిన పురపాలక శాఖ మంత్రి కేటిఆర్, అబ్కారి శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## జయశంకర్‌సార్ పోరాటం స్పూర్తిదాయకం

**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫేసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను పరకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టిఆర్ఎస్ పట్టణ ప్రధానకార్యదర్శి మేరుగు శ్రీశైలం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్‌చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్‌సార్ సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్‌సార్ పోరాటం స్పూర్తిదాయకమని అన్నారు. జయశంకర్ సార్ స్పూర్తి ప్రజలకు ఎతగానో ప్రభావితం చేసిందని తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించాలని ఆయన నిరంతరం పరితపించారని, మలి తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరుపులేనిదని కొనియాడారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసిఆర్ జయశంకర్‌సారక్ష ఆకాంక్షలను, ఆశయాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్‌సార్ తెలంగాణ పోరాటానికి దిక్సూచిగా నిలిచారన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు యశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి జయశంకర్ సార్ తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్, పరకాల జడ్పిటిసి సిలువేరు మొగిళి, పిఏసిఎస్ మాదారం చైర్మన్ నల్లెల లింగమూర్తి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు దేవాలయ కమిటిల డైరెక్టర్లు, తెరాస నాయకులు పట్టణ కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల మహిళా కమిటీ అధ్యక్షురాలు గంట కళావతి, యూత్ ఎస్సిసెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, కార్మిక సెల్, వార్డు కమిటీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో....**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫేసర్ జయశంకర్ 88వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళ్లు అర్పించారు. ప్రొఫేసర్ జయశంకర్ సేవలు చిరస్మరణీయమని ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేషం కొనియాడారు. పట్టణంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మల్లేషం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించుకుంటూ తెలంగాణ భావాజాల వ్యాప్తికి జయశంకర్ తన జీవితాన్ని దారపోశారని కొనియాడారు. జయశంకర్‌సార్ తెలంగాణ సమాజానికి ఎన్నటికి సూ ్ఫర్తి ప్రదాతగానే నిలుస్తున్నారన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో...**

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకొని శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయశంకర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిని ్సపాల్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రొఫేసర్ జయశంకర్‌సార్ వైస్ ఛాన్సలర్‌గా కాకతీయ యూనివర్సిటీకి ఎనలేని సేవలు చేశారని అన్నారు. కొత్తపల్లి జయశంకర్ 1952 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణకు కీషి చేశారన్నారు. రెండు రాష్ట్రాల మధ్యల వచ్చిన సమస్యలను దూరం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## తల్లిపాలే బిడ్డలకు శ్రేయస్కరం

**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

పాలు ఇవ్వకపోవడం వలన కలిగే నష్టం వెలకట్టలేనిదని తల్ల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని రైతువేదిక సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్‌శాడి టీచర్లకు, ఆయాలకు యూనిఫార్మ్ చీరలను అంగవైకల బాలికలకు న్యూట్రీ కిట్స్‌ని పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని మన అందరికి తెలుసన్నారు. గ్రామాలలో అంగన్‌వాడి టీచర్ల సేవలు మరువలేనివని, చిన్న పిల్లలకు విద ్యలో భవిష్యత్ పునాదులు వేసేది అంగన్‌వాడి కేంద్రాలలో అన్నారు. నియోజకవర్గలో శిథిలావస్థలో పక్క భవనాలు లేని అంగన్‌వాడి కేంద్రాలకు సీఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి నూతన భవనాలు మంజూరు చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు గురుకులాలను తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు ఊహించిన దానికంటే ఎక్కువ వేతనాలు పెంచి అందిస్తున్న ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. తెలంగాణరాష్ట్రంలో ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయని పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలలో పరిశుభ్రైన వాతావరణం ఏర్పడిందన్నారు. గతంలో లాగా సీజనల్ అంటువ్యాదులు లేవని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో గత ప్రభుత్వాల హాయంలో గ్రామాలు ఎలా ఉన్నాయో తెలంగాణ ఏర్పాటు తర్వాత సీఎం కేసిఆర్ పాలనలో గ్రామాలు ఎలా ఉన్నాయో ప్రజలు గమనించాలన్నారు. కరోనా వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. దేశానికి వెన్నుముఖ అయిన రైతులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి సీఎం కేసిఆర్ ఎంతో చేస్తున్నారన్నారు. కరోనా వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసిఆర్‌దేనన్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతులకు అండగా నిలిచి వారి అభివృద్ధికి సీఎం కేసిఆర్ ఎంతో చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు, అంగన్‌వాడి సిబ్బంది తల్లులు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**పరకాల, ఆగస్టు 6, ప్రభాతవార్త**

దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలో మహాత్మజ్యోతిరావుపూలే, మైనార్టీ గురుకుల పాఠశాలలను శనివారం స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆకస్మిక తనిఖి చేశారు. పాఠశాలలోని వంట గది భోజనశ్శాలక స్టోర్ రూమ్‌లతో పాటు తరగతి గదులను పరిశీలించి, హాస్టళ్లో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. కార్యాలయంలో హాజరు, అడ్మిషన్ల రిజిస్టర్లను పరిశీలించారు. వానాకాలం విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని ప్రిన్సిపాల్‌కి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని అధికారులకు ఆదేశించారు. గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ గది ముందు ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గురుకుల పాఠశాలలో రూపు రేఖలు మారాయని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**కాటారం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ 88వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం.మల్లిఖార్జున్ రెడ్డి, ఏపిఓ ఎన్.వెంకన్న, కార్యాలయ సిబ్బంది విద్యానాథ్, రవిశంకర్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నిలిచిన వరద నీటిలో తెప్పలతో బీజేపీ నాయకుల విన్నూత్న నిరసన



**జనగామ, ఆగస్టు6, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ జాతీయ రహదారి గత నాలుగు రోజులుగా జలదిగ్బంధంలో ఉండడంతో బీజేపీ నాయకులు శనివారం వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. బీజేపీ పట్టణశాఖ అధ్యక్షులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో వ్యాపారస్తులను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరదనీటిలో తెప్పలతో వినూత్న నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు అనేక ఇబ ్బందులకు గురవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని, వరద నీటికి ప్రధాన రహదారిసైతం కోతకు గురవుతుందన్నారు. దీనివాలన ప్రయాణీకులు గుంతల్లో పడి గాయాలపాలవుతున్నారని, రోడ్డుపక్కన ఉన్న వ్యాపారస్థులు బయటకు వెళ్లాలన్నా దారిలేక ఆగమ్యగోచరంలో ఉన్నారన్నారు. జాతీయ రహదారిపై భారీగా వరదనీరు చేరడంతో రహదారిపక్కనే వ్యాపారం చేసుకునే వ్యాపారస్థులు నిలిచిన నీళ్లతో వ్యాపారంలేక కిరాయిలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. దుకాణాల ముందు కాలువల ద్వారా నీరు ప్రవహించడంతో ఎక్కడ గొయ్యిఉందో అర్థంకాని పరిస్థితి నెలకొందని, దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. వరద నీరు మూడు రోజులనుంచి ప్రవేశించడంతో కాలనీవాసుల ఇళ్లలోకి పాములు, పురుగులు, దోమలు రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలోని వివిధ పార్టీ నాయకులతో సమీక్షించి పట్టణ ప్రగతి కమిటీవేసి అభివృద్ధిని ప్రణాళికాబద్దంగా అభివృద్ధి జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్, జిల్లాప్రధాన కార్యదర్శి సౌడరమేష్, శివరాజ్‌యాదవ్, గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య, జిల్లాప్రచార కార్యదర్శి పెద్దోజు జయగదీస్, కాసుల శ్రీనివాస్, పులిగిల్ల చంద్రయ్య, బీజెవైఎం నాయకులు క్రాంతి, ఓబీసీ పట్టణ అధ్యక్షులు గోధుమలఅశోక్, ఎస్సీమోర్చ పట్టణ అధ్యక్షులు తోకల హరీ, ఎస్టీమోర్చ పట్టణ అధ్యక్షులు తిరుపతి, మధు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

**జఫర్‌గడ్, ఆగస్టు6, ప్రభాతవార్త:**
జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(ఐ) గ్రామానికి చెందిన కలకోట సోములు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారికుటుంబానికి గ్రామసర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్‌బాబు పరామరి ్శంచారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆర్థికసాయం అందించి అలాగే క్వింటాల్ బియ్యాన్ని వారు అందచేశారు. కార్యక్రమంలో గ్రామ కారోబార్ ఓంకార్, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కలకోట రవి, కొమురయ్య, సుధాకర్, మల్లేశ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్యాకల్టీ వర్క్‌షాప్

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
కిషన్‌పురలోని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో కేరిర్ బిల్డింగ్ త్రూ రిసెర్చ్ పబ్లికేషన అండ్ అకాడమిక్ సోషల్‌నెట్వర్క్ ఫ్యాకల్టీ వర్క్‌షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శేషాచలం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఐసెట్ కన్వీనర్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ ఆచార్యకె.రాజిరెడ్డి మాట్లాడుతూ నేటి పోటీరంగంలో ప్రతీ ఫ్యాకల్టీ మెంబర్‌కి కెరీర్ బిల్డింగ్ డెవలప్‌మెంట్ తప్పనిసరి అని ఇలాంటి వర్క్‌షాపులు ఫ్యాకల్టీకి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. వర్క్‌షాప్ మొత్తం నాలుగు సెషన్లుగా నిర్వహించామని, మామిడాల సుధాకర్, డాక్టర్ ఎల్పీరాజ్‌కుమార్, సురేష్‌చంద్ర వంటివారు రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించినట్లు కళాశాల ఎంపీఏ విభాగాధిపతి వర్క్‌షాప్ డైరెక్టర్ ఎస్.మహేందర్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ విశ్వవిద్యాలయానికి చెందిన 80మంది పరిశోధకులు పాల్గొని ప్రయోజనం పొందినట్లు కళాశాల ఎంబీఏ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హరిందర్‌రెడ్డి, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ రాజా ప్రసాద్ పాల్గొన్నారు.



## రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించేందుకు అధికారుల చర్యలు



**జనగామ, ఆగస్టు6, ప్రభాతవార్త:**
జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ మెయిన్‌రోడ్డు జెకెఎస్ అగ్రిమాల్ ఎదురుగా భారీ వర్షంతో జలమయమైన వర్షపునీటిని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకలజమున లింగయ్య, 20వ వార్డుకౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలంతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులతో వరద నీరు రోడ్డుపై నిల్వకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డీఈ చంద్రమౌళి ఆధ్వర్యంలో జేసీబీతో నీటికి అడ్డుగాఉన్న వాటిని తొలగించి పనులను చేపట్టారు.

## పురుగుల మందు తాగి వృద్ధుడు మృతి

**దుగ్గొండి, ఆగస్టు 6,ప్రభాతవార్త**
పురుగుల మందు తాగి వృద్ధుడు మృతిచెందిన సంఘటన నాచినపల్లి గ్రామంలో జరిగింది. మృతుడి కుమారుడు పోలీసుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాచినపల్లి గ్రామానికి చెందిన కొమ్మరి నర్సయ్య(74) అనే వృద్ధుడు మృతిచెందారు. కడుపు నొప్పి అప్పుడప్పుడు వచ్చేదన్నారు. రెండో తేదిన కడుపు నొప్పి భాగా వచ్చిందన్నారు. రాత్రి కడుపు నొప్పి బరించలేక పురుగుల మందు తాగి పడుకున్నారన్నారు. ఉదయం లేచి చూసే సరికి నోట్లో నుంచి నురుగు వస్తుందన్నారు. వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా తీవ్రతరం కావడంతో వరంగల్ ఎంజిఎంకు తరళించారన్నారు. చికిత్స పొందుతూ మృతిచెందారన్నారు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారన్నారు. పోలీసులు శవపంచనామా జరిపి కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**ప్రభాతవార్త, ప్రతినిధి, హన్మకొండ:**
తెలంగాణ సిద్దాంత కర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో జయశంకర్ సార్ శాశ్వతంగా గూడు కట్టుకొని ఉన్నారని ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కలెక్టర్ గోపి అన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా శనివారం ఏకశిల పార్కులో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఆచార్య జయశంకర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన నిరంతర కృషిని ఆయన ధృఢ సంకల్పాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, నగర పాలక సంస్థ కమీషనర్ ప్రావీణ్య, హన్మకొండ అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ చైర్మన్లు, ఆర్డీవో అధికారులు, కార్పోరేటర్లు, టిఎన్‌జీవో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**బిసి జాక్ ఆధ్వర్యంలో**

ఆచార్య జయశంకర్ 88వ జయంతి సందర్భంగా తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్‌కు బిసి జాక్ నేతలు, విశ్రాంత ఆచార్యులు కూరపాటి వెంకటనారాయణ, ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డా॥ టి. శేషు, బిసి కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సోమిడి అంజన్ రావు, బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాసులు, తదితరులు కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో ట్యాంక్ బండుపై ప్రతిష్టింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా డిమాండు చేశారు.

## ఆర్ట్స్ కళాశాలలో జయశంకర్ జయంతి

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలంగాణ సిద్ధాంత కర్త డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతిని కళాశాలలో నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న అయిలయ్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ అయిలయ్య జయశంకర్ సార్ గురించి కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ కరునాకర్, డాక్టర్ రాజు, జయశంకర్‌తో తనకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.




## సిఎ కేసిఆర్‌కు కనువిప్పు కల్గి జీఓ విడుదల చేయాలి

-వీఆర్‌ఏల జిల్లా కో-చైర్మన్ బందెల జితేందర్



**కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కనువిప్పు కలిగి వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీల మేరకు జీఓను విడుదల చేయాలని నిరసిస్తూ వీఆర్‌ఏల నిరవధిక ధీక్ష శిభిరం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈనిరసన కార్యక్రమంలో వీఆర్‌ఏల జిల్లా కో-చైర్మన్ బందెల జితేందర్, జిల్లా కన్వీనర్‌లు బొడ్డు సతీష్, రమాదేవి, మండల చైర్మన్ పట్టి లక్ష్మయ్య మరియు మండల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

## అమ్మపాలు అమృతం లాంటివి...

**టేకుమట్ల, ఆగస్టు 06, ప్రభాతవార్త**
ఈ భూ ప్రపంచం మీద అమ్మ పాలు అమృతం లాంటివని, సృష్టిలో కల్తీ లేనివి అమ్మపాలు మాత్రమేనని సుబ్బక్కపల్లి సర్పంచ్ కందుల విజయ దేవేందర్ అన్నారు. శనివారం టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామంలో అంగవ్వాడీ టీచర్ రాచమల్ల స్వప్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవానికి సర్పంచ్ కందుల విజయ దేవేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటో తేదీని తల్లిపాలు అధినంగా పాటిస్తున్నామని, అందులో భాగంగానే ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడవ తేదీ వరకు తల్లి పాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని వారన్నారు. పుట్టిన శిశువుకు ముర్రు పాలు పట్టడం వల్ల ఎలర్జీ రాకుండా తోడ్పడుతుందని, ముర్రు పాలలో బిడ్డకు కావలసిన పోషక విలువలు అందుతాయని, తల్లిపాలు బిడ్డకు రోగ నిరోధక టీకాగా పని చేస్తాయని, తల్లిపాలు శిశువుకు త్వరగా జీర్ణం అవుతుందని, తల్లి పాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సహజ అత్యుత్తమైన పౌష్టికాహారము అని ఈ సందర్భంగా వారన్నారు. తల్లిపాల వారోత్సవ సందర్భంగా గర్బిణీ స్త్రీలకు బాలింతలకు గుడ్లు, పాలు, చిరుధాన్యాలు, బాలామృతం, అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కందుల విజయ దేవేందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, ఉప సర్పంచ్ పారిపెల్లి స్వామి, ఆశ కార్యకర్త టి శ్రీమతి, సిఏ మానస, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు

**శాయంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతిని పురస్కరించుకుని శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం నందు ఆయన చిత్రపటానికి పూలమాలులు వేసి ఘనంగానివాళుర్పించారు. ఈసందర్భంగా స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మండల అధ్యక్షుడు సలేంద్ర రవీంద్రాచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్‌పాత్ర మరువలేనిదని, 1969 ఉద్యమం మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, సీఎం కేసీఆర్‌కు మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పనిచేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నుముకగా ఆచార్య జయశంకర్ నిలిచారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం అనునిత్యం తపిస్తూ ఉద్యమ కార్యాచరణకోసం అనుక్షణం పనిచస్తూ తెలంగాణనే ఊపిరిగా బ్రతికిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని నిర్వహించుకోవడం ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ చరిత్రలో ఎప్పటికి గుర్తుండిపోయే వ్యక్తి జయశంకర్ అని ఉద్యమకారుడి నుంచి మహోపాధ్యాయుడి దాకా ఆయన తెలంగాణకు దిక్సూచిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వినుకొండ శంకరాచారి, రాంగోపాల్, వినుకొండ సురేంద్రచారి, ప్రసాద్, బొల్లోజు ఓంకార్, రవి, కిషోర్, వీరనర్సయ్య, రమేష్, పరిపూర్ణాచారి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**చెన్నారావుపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక టిఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణి చేశారు. జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎం.ఎ.గఫర్, జున్నుతుల మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**కోనాపురంలో....**

కాగా కోనాపురం గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దొంగల రాజ్‌కుమార్, గ్రామ సర్పంచ్ వెల్దె సుజాత సారంగం, ఎంపిటిసి గుండాల మహేందర్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇందులో అనుముల జనార్ధన్, బానుపురం రాజేందర్, చిలువేరు చిరంజీవి, రాజవీరు, పున్నం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పెద్దికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం మిఠాయిలను పంపిణి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న- శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, సొసటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి పాలకవర్గం సొసైటి సీఈవో ఆంజనేయులు అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి




**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త**

చట్టసభల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు తోట చంద్రకళ అన్నారు. భారత జాతీయ మహిళ సమాఖ్య నర్సంపేట మండల మహాసభకు పాలక కవిత అధ్యక్షతన జరిగిన సభలో తోట చంద్రకళ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల వివక్షత తోటి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించకుండా మాటలతోనే మభ్యపెడుతూ కాలం వెళ్లబుచ్చుతూ ఉన్నారు. రోజురోజుకు మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా అవి అమలు పరచడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల అంగబలం అధికారిక బలం డబ్బు ఉన్న వారికి చట్టాలు దాసోహం చేస్తున్నాయనీ ఇప్పటికైనా చట్టాలను సక్రమంగా అమలు చేయకపోతే మహిళల ఆగ్రహానికి ప్రభుత్వాలు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శైలజ, మంజుల, మమత, శారద, మాధవి, యశోద, అరుణ, గుణవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్‌సార్ జన్మదిన వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త**

ప్రొఫేసర్ జయశంకర్‌సార్ జన్మదిన వేడుకలను క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలంగాణ సిద్దాంత కర్త, ఉద్యమకారుడు, ప్రొ.కొత్తపెల్లి జయశంకర్ సార్ 88వ జయంతిని పురస్కరించుకొని నర్సంపేట క్యాంపు కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ పట్టణ పార్టీ అధ్యక్షులు మండల పార్టీ అధయక్షులు, నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ బాద్యులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.....**

నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జయశంకర్‌సార్ స్వప్నం నెరవేర లేదని వారు కలగన్న సామాజిక తెలంగాణ సాధించలేక పోయామని టీపీసీసీ మెంబర్ పెండెం రామాంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శి మున్సిపాలిటి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో...**

తెలంగాణ ఉద్యమ సిద్దాంతకర్త ప్రొఫసర్ జయశంకర్‌సార్ 88వ జయంతి పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు జాటోతు రమేష్ ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**దుగ్గొండిలో.....**

తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫేసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, మామునూరి సుమన్, సుకినె రాజేశ్వర్‌రావు, పిండి కుమారస్వామి, బీరం సంజీవరెడ్డి, గుడిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, సానబోయిన రాజ్‌కుమార్, తోకల నర్సింహారెడ్డి, యాదగిరి సుధాకర్, శంకేషి కమలాకర్, బండి జగన్నాధం, జంగిలి రవి, ముదురకోల కృష్ణ, మోహన్‌రావు, సొంగతి రాజన్న రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని గిర్నిబావిలో భద్రుక డిగ్రీ కళాశాలలో జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గాదె ఇసాక్, రవికుమార్, రాజు, రజాక్, తొగర్రాయి, పాఠశాలలో ప్రొఫేసర్ జయశంకర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరచారి, ఉపాధ్యాయులు సారయ్య, శ్రీనివాస్, సుశీల, రఘు, వెంకటేశ్వర్లు, పద్మశ్రీ, వీరస్వామి, మహాత్మజ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవేందర్, ఉపాధ్యాయులు శోభారాణి, కోటి, మందపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రొఫేసర్ జయశంకర్ జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి ఆధ్వర్యంలో హరితహారం మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న- శ్రీనివాస్‌గౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్‌రెడ్డి, సొసటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటి పాలకవర్గం సొసైటి సీఈవో ఆంజనేయులు అధికారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

తెలంగాణ జాతిపిత ప్రొఫేసర్ సార్ జయంతి వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సంఘాల్లో వివిధ పార్టీ కార్యాలయాల్లోని శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన ఘనతను గుర్తు చేసుకున్నారు. నేటి యువత జయశంకర్‌సార్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....**

తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫేసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు లింగగిరి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మాదారపు భాస్కర్, వార్డు సభ్యులు పరకాల రాజన్న మేడబోయిన కుమార్, మంద యాకాంబ్రం, అనుముల అశోక్, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్దార్ధ గురుకులంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రొఫేసర్ జయంతి వేడుకల్లో జడ్పిటిసి బానోతు పత్తినాయక్, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, సర్పంచ్ కుండె మల్లయ్య, ఎం.ఎ.గఫర్, జున్నుతుల మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సిద్దార్ధ గురుకులంలో కరస్పాండెంట్ కందిగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం కర్ణాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.





## తెలంగాణ పట్టు సుష్మాస్వరాజ్

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

యూపిఎ ప్రభుత్వంలో పార్లమెంట్‌లోని తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని పట్టుబట్టిన మహానుభావురాలు, మాజీ కేంద్ర మంత్రి సుష్మాస్వరాజ్ అని బిజెపి మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు, సుష్మాస్వరాజ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత జయశంకర్‌సార్ ఆశయ సాధన ఈ ప్రాంత ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాల ప్రక్రియ అని ఆయన ఆశయ సాధనను పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మాజీ కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్ పార్లమెంట్‌లో ముక్తకంఠంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని అప్పటి యూపిఎ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన మహనీయురాలు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యవంతం

**దుగ్గొండి, ఆగస్టు 6, ప్రభాతవార్త**

పిల్లలు తల్లిపాలు తాగితే ఆరోగ్యవంతంగా ఉంటారని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని తొగర్రాయి, శివాజినగర్, వెలమపల్లి, అంగన్‌వాడి కేంద్రాలలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు శనివారం నిర్వహించారు. ముందుగా గ్రామ పురవీదుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాప జన్మించిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గర్భిణీస్త్రీలు, పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా జన్మనిస్తారన్నారు. బాలింతలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, లింగంపెల్లి ఉమా రవీందర్, అంగన్‌వాడి సూజర్‌వైజర్ శ్రీదేవి, సిహెచ్ఎన్ మేరి, ఏఎన్ఎం సునిత, అంగన్‌వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# కెజిబివి టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

### సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

*వెంకటాపూర్, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అన్నారు. మండలంలోని జవహర్ నగర్ కెజిబివి పాఠాశాలలో జిల్లా ప్రధానకార్యదర్శి సిరువ సతీష్ కుమార్ తో కలిసి సభ్యత్వం నమోదు, ఎస్టీయు 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే వజ్రోత్సవం కార్యక్రమం గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని, బదిలీలు వెంటనే చేపట్టాల, అదే విధంగా హాస్టల్ నిర్వహణ కోసం ప్రత్యేక వార్డెన్‌ను నియమించాలని, సాధారణ మహిళా ఉద్యోగులకు వర్తించేలా సెలవులను మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కసన్ సింగ్, జిలాల ఉపాధ్యక్షురాలు బానోతు లలిత, కార్యదర్శి గుగులోతు దేవి, అనిత, చందన, మమత,



# తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్

### ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్

*ఏటూరునాగారం, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అన్నారు. ఏటూరునాగారం మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మాచర్ల వీరభద్రం అధ్యక్షత వహించగా మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం పలువురికి ఆదర్శమని, తెలంగాణ సిద్ధాంతకర్త ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల ప్రధానకార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, వాంకుడోతు రాంబాబు జిల్లా ఉపాధ్యక్షులు కసన్ సింగ్, కన్నాయిగూడెం మండల శాఖ అధ్యక్షులు సుమలత దేవి, నాయకులు ఉట్నూరు రాంబాబు, సామల సతీష్, రౌతు రాజు, బానోతు కోటి, ఏ. రాజేందర్, రాకేష్, గోపాలకృష్ణ, విజయ లక్ష్మి, అనుజ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ ఫలితాలను తరగతి గదిలో అన్వయించాలి

### ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

### ప్రతి రోజు సమయ పాలన పాటించాలి

### ములుగు వెలుగు ద్వారా అటెండెన్స్ వేయాలి

### మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్

*ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

తొలిమెట్టు శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న శిక్షణా ఫలితాలను తరగతి గదిలో అన్వయించుకొని విద్యార్థులకు ఉత్తమ బోధన చేయాలని ఎంఈఓ, కోర్సు డైరెక్టర్ సామల శ్రీనివాస్ ఉపాధ్యాయులను కోరారు. జిల్లా కేంద్రంలో సెకండ్ స్పెల్ ములుగు, వెంకటాపూర్ మండలాల ఉపాధ్యాయులకు గత మూడు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. శిక్షణా తరగతుల్లో చివరి రోజున ముగింపు సమావేశంలో మండల ఏఎంఓ ప్రభాకర్ తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు తొలిమెట్టు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్లాన్ ప్రకారం విద్యార్థులకు బోధన చేయాలని ఆయన సూచించారు. తరగతిలోకి బోధన చేసేందుక ఉపాధ్యాయులు ముందు రోజున లెసన్ ప్లాన్ తయారు చేసుకొని బోధన చేయాల్సి ఉంటుం దని, విద్యార్థుల నుండి అభ్యసన ఫలితాలను రాబట్టాలని ఆయ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు షర్మిల, రాందేవ్, రాజయ్య, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కాగా ఉపాధ్యాయులకు ఇచ్చిన టాస్‌లో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.

# బెస్ట్ ఆగ్రో ఫారెస్ట్రీ ఫార్మర్‌గా పందికుంట సర్పంచ్

### హైదరాబాద్‌లో అవార్డు ప్రదానం

*ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :*

సెంటర్ ఫర్ పీపుల్స్ ఫారెస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిషా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో పలు స్వచ్ఛంద సేవలు నిర్వహిస్తుంది. ములుగు జిల్లా పందికుంట గ్రామానికి చెందిన సమ్మక్క సారక్క ఎప్‌పిఓ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాజెక్టు గ్రామ సర్పంచ్‌ని ది బెస్ట్ ఆగ్రో ఫారెస్ట్రీ ఫార్మర్ గా ఎంపిక చేసింది. ఎంపికైన సర్పంచ్‌కి ఆ సంస్థ 20 వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్‌కి సిపిఎఫ్ అవార్డు ఇచ్చి సత్కరించారు. పందికుంట గ్రామంలోని వైకుంఠ దామం చుట్టు ప్రక్కల మొక్కలు నాటి, వాటిని సమర్థవంతంగా కాపాడినందుకు బెస్ట్ సర్పంచ్ అవార్డు ఇచ్చినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ఇంచెంచెర్వు పల్లి గ్రామానికి చెందిన కామ అశోక్‌కు, సిబ్బంది రమేష్, భరత్‌లకు అవార్డు ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో ఆర్డినేటర్ బి.ఎన్. చారి, ప్రాజెక్టు మేనేజర్ పి. రాము, ఎఫ్ఎఫ్ సురేష్ పాల్గొన్నారు.




# మేడారం అభివృద్ధిపై పట్టింపేది ....?

### -వరద బాధితులను నిర్లక్ష్యం చేశారు

### -రైతుల భూముల్లో గండ్లు పడితే బాగు చేయలేదు

### -కలెక్టర్ దృష్టి పెట్టాలని రైతులు వినతి

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మేడారం సమీపంలోని పొలాలన్ని గండ్లు పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం కలెక్టర్ పట్టించుకోలేదని రైతులు సిద్దబోయిన పాపారావు, సిద్దబోయిన లక్ష్మణరావు, సిద్దబోయిన శ్రీనివాస్ అన్నారు. కుండపోత వర్షాలకు మేడారం, ఊరట్టం, కన్నెపల్లి, నార్లపురం, రెడ్డిగూడెం, కొత్తూరు సమీపంలోని పంటపొలాలన్ని గండ్లు పడి సాగుచేయలేని విధంగా నష్టపోయామని తెలిపారు. వర్షాలు తగ్గిన తరువాత కూడా మేడారం వైపు ప్రభుత్వ అధికారులు కన్నెత్తి చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వరద ముంపు గ్రామాల్లో పర్యటించి సర్వే చేపిస్తామని జిల్లా కలెక్టర్ కృష్ణ గత నెలలో తెలిపి తెలిపారు. నెల రోజులు దాటినప్పటికి అధికారులు మాత్రం ఇటువైపుగా రాలేదన్నారు. ఇప్పటికైనా మేడారం పరిసర గ్రామాల రైతులు తెలిపిన పట్టించుకోవాలని అన్నారు.



# ములుగు వార్త

# తహసీల్దార్‌ను నిలదీసిన వరద ముంపు బాధితులు

### న్యాయం చేయాలని డిమాండ్

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశానికి హాజరైన తహసీల్దార్ సంజీవను గోదావరి వరద ముంపు బాధితులు తమకు



న్యాయం చేయాలని 5వ, 6వ వార్డులకు చెందిన బాధితులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముంపు బాధితులు మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సర్వే సక్రమంగా నిర్వహించడం లేదని, అర్హులకు ప్రభుత్వ సహాయం అందకుండా ఇష్టానుసారంగా అనర్హులకు సహాయం అంద జేశారని మండి పడ్డారు. వెంటనే రీ సర్వే నిర్వహించి తమకు ప్రభుత్వ సహాయం అందే విధంగా చూడాలని కోరారు. దీంతో స్పందించిన తహసీల్దార్ సంజీవ ముంపుకు గురైన బాధితులందరికీ సహాయం అందే విధంగా చూస్తామని, ఇట్టి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

# ఐటీడీఏ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*ఏటూర్‌నాగారం, ఆగస్టు 6, ప్రభాతవార్త:*

మంగపేట మండలంలోని చుంచుపల్లి గ్రామంలో ఈ నెల 4న లారీ



బోల్తా పడిన సంఘనలో మృతి చెందిన కల్తి ధిలీప్ కుటుంబానికి ఐటీడీఏ ఆధ్వర్యంలో తక్షణ సహాయం కింద రూ. ట్రైబల్ వెల్ఫేర్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 25 వేల చెక్కు మరియు నిత్యవసర సరుకులను శనివారం ఏవో దామోదర్ స్వామి మృతుల తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది..

# పక్కా లెసన్ ప్లాన్‌తో వివరించిన టీం

**ములుగు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తొలిమెట్టు శిక్షణలో భాగంగా వెంకటాపూర్ స్పెల్‌లో చివరి రోజున ఉపాధ్యాయులు గణిత బోధనపై లెసన్ ప్లాన్ తయారు చేసి వివరించారు. శిక్షణలో దాదాపు అన్ని టీంలు చక్కగా లెసన్ ప్లాన్ తయారు చేసి ప్రజెంటేషన్ చేసినప్పటికీ ఇంచెంచెరువు పల్లె ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘుపతి తన టీం ఆధ్వర్యంలో సంఖ్యల గురించి తెలుసుకోవడం అనే పాఠ్యాంశం తీసుకొని లెసన్ ప్లాన్ ను ఇంగ్లీషు మీడియంలో తయారు చేశారు. తన టీం ఆధ్వర్యంలో ఆయన శిక్షణా తరగతిలో ప్రజెంటేషన్ చేసి తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ టీంలో ఉపాధ్యాయులు రాజేందర్, రవి, జితెందర్ రెడ్డి, పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రంలో పందికొక్కులు, పాముల తిష్ట

- బాలలకు అందించే ఆహారం నేలపాలు
- శిథిలావస్థలో భవనం పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోని అధికారులు
- తృటిలో తప్పించుకున్న అంగన్‌వాడి టీచర్ - భయాందోళనలో బాలల తల్లిదండ్రులు

**నల్లబెల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త:** అంగన్‌వాడి భవనంలో పందికొక్కులు, పాములు తిష్టవేసి ప్రభుత్వం బాలలకు అందించే పౌష్టికాహారమైన పాలప్యాకెట్లు, గుడ్లు, బాలామృతాన్ని పాములు, పందికొక్కులు ధ్వంసం చేసి నేలపాలు చేసిన సంఘటన మండలంలోని రేలకుంట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, అంగన్‌వాడి టీచర్ కథనం ప్రకారం రేలకుంట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం గత కొంత కాలంగా శథిలావస్థకు చేరుకోవడంతో పాటు భవనంలోని గదులలో తరుచు పాములు, పందికొక్కులు విహారం జరుగుతూ ఉండేది. ఈ క్రమంలో పలుమార్లు ఇబ్బందులు ఎదుర్కొన్న అంగన్‌వాడి టీచర్ అంబటి లక్ష్మి, గ్రామస్తులు ఈ సమస్యపై ఉన్నతాధికారులు తెలియజేసినప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందించే అంగన్‌వాడికి సంబందించిన పౌష్టికాహారం రెండు రోజుల క్రితమే ఆర్టీసి కార్గో వాహనం ద్వారా రేలకుంట గ్రామానికి చేరుకోవడంతో ఆ సరుకులను తీసుకున్న అంగన్‌వాడి టీచర్ ఎప్పటిలాగానే అంగన్‌వాడి కేంద్రంలో భద్రపరిచి శనివారం ఉదయం తన విధి నిర్వాహణలో భాగంగా అంగన్‌వాడి భవణాన్ని తలుపుతీయడంతో





ఒకేసారి నాగుపాములు దర్శనమివ్వడంతో అవాక్కయిన ఉపాధ్యాయురాలు కేకలు వేయడంతో సమీప గృహాల వాల్లు వచ్చి ఆ పాములను చంపేశారు. ఇది గమనించిన గ్రామస్తులు తృటిలో అంగన్‌వాడి టీచర్‌కు పెద్ద ప్రమాథం తప్పిందని పేర్కొన్నారు. భవణంలోని గదులలో ఉన్న బాలమృతం, పాలప్యాకెట్లు, కోడిగుడ్లు, ధ్వసమై నేలపాలు అయిన సంఘటనను చూసి అంగన్‌వాడి టీచర్ కన్నీటి పర్యాంతమైంది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఉదయం పది గంటల తర్వాత అంగన్‌వాడి కేంద్రానికి వచ్చే బాలలకు, టీచర్‌కు ఏమైనా పాముకాటుతో ప్రమాదం జరిగితే ఆ నష్టాన్ని ఎవరు భర్తీ చేసే వారని వారు వాపోయారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ సమస్యపై సంబందిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోక పోవడం పట్ల అంగన్‌వాడి కేంద్రాలపై అధికారులకు ఉన్న నిర్లక్ష్యం తేటతెల్లమైందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత ఉన్నతాధికారులు ఈసమస్యపై దృష్టిపెట్టి రేలకుంట అంగన్‌వాడి కేంద్రాన్ని పటిష్టింగా మరమ్మత్తులు చేయించి పాములు, పందికొక్కుల నుండి బాలలకు అందించే ఆహారాన్ని రిక్షించి ఉపాధ్యాయురాలుకు, బాలలకు ఎలాంటి ఆపద రాకుండా చూడాలని గ్రామస్తులు కోరారు. ఏదేమైనప్పటికి ఆ ఉపాధ్యాయురాలు ప్రాణాపాయం నుండి తప్పించుకోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.

# వామ్మో ... ఇసుక లారీలు ..!

- రోడ్డు దాటాలంటే భయం - బిక్కుబిక్కున విద్యార్థులు
- భయాంతో జంకుతున్న ప్రయాణికులు - పట్టించుకోని అధికారులు
- జలగలంచ వంతెనకు పొంచి ఉన్న ప్రమాదం - అడ్డు అదుపులేని లారీల రవాణా

**తాడ్వాయి ప్రభాతవార్త :** వామ్మో ఇసుక లారీల .. రోడ్డు దాటాలంటేనే భయమేస్తుంది .. అని పాఠశాల విద్యార్థులు భయపడుతున్నారు. మండల కేంద్రంలో గత ఆయా పాఠశాల విద్యార్థులు రోడ్డు దాటి వేరే పాఠశాలకు వెళ్ళి పరీక్షలు రాయాల్సి వస్తుంది. ఇందుకోసం రోడ్లు దాటాల్సి వస్తుంది. రెండు రోజులుగా ఇసుక లారీల రవాణా చేస్తూ రైళ్ళ మాదిరి వేగంతో వెళ్తున్నాయి. దీంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్ళాల్సి వస్తుందని అంటున్నారు. అదుపులో తప్పి లారీ యాక్సిడెంట్ అయిందో పచ్చడి పచ్చడి అవ్వాల్సిందేనని అంటున్నారు.

**పట్టింపులేనట్లుగా అధికారులు:** ఇసుక లారీలను అదుపు చేయడంలో అధికారులు పట్టింపులేనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇటు పోలీసులు పట్టించుకోవడం లేదని అటు జిల్లా కలెక్టర్ కూడా పట్టింపులేనట్లుగా వ్యవహరించడం ఏ మాత్రం బాగలేదని అంటున్నారు. హైవే రోడ్డుపై ఊపిరి మెసలని విధంగా



ఇసుక లారీలు వెళ్తున్నాయి. బస్సులు, బైకులపై వెళ్ళే ప్రయాణికులు రోడ్డు వెంబడి వెళ్ళాలంటేనే భయపడుతున్నారు.

**లారీలతో జలగవంచ వంతెనకు ముప్పు:** ఇసుక లారీలతో తాడ్వాయి సమీపంలోని జలగలంచ వంతెనకు ప్రమాదం పొంచి ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఓవర్‌లోడ్‌తో వెళ్ళడంతో వంతెన కూలిపోయే విధంగా ఉంటుందంటున్నారు. ఇసుక బస్తాలతో కట్టలు కట్టి అడ్డుకట్ట వేశారు. వంతెన కొట్టుకుపోకుండా తాత్కాలికంగా పనులు చేపట్టారు. కానీ ఇసుక లారీలతో ప్రమాదం వాటిల్లుంతుందని అన్నారు.

# రాష్ట్రాలపై కేంద్రానికి రాజ్యాంగ పరమైన బాధ్యత ఉంది

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రాలపై కేంద్రానికి రాజ్యాంగ పరమైన బాధ్యత ఉంది అని పూర్వపు రాష్ట్రపతి ప్రెస్‌కార్యదర్శి, ఆఫీసర్ ఆన్‌స్పెషల్‌డ్యూటీ, పూర్వపు ప్రధానమంత్రి కార్యాలయ సంచాలకులు రాజ్యసభ సెక్రటేరియట్ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ సాహు అన్నారు. కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అధ్యక్షతన విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన డాక్టర్ కె.జయశంకర్ 10వ స్మారక ఉపన్యాసం ఇండియన్ కాన్సిస్ట్యూషన్ అండ్ ఫెడరల్ విజన్: డైనమిక్ ఇన్ ఇండియా టుడే అనే అంశంపై చేశారు. కేంద్రానికి రాష్ట్రాలపై రాజ్యాంగపరమైన





బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో సభాధ్యక్షత వహించిన వీసీ ఆచార్య టి.రమేష్ మాట్లాడుతూ డాక్టర్ జయశంకర్ పేరా గోల్డ్ మోడల్ ఏర్పాటు చేస్తామని, విశ్వవిద్యాలయ హ్యూమానిటిస్ బిల్డింగ్‌లో జయశంకర శిలావిగ్రహాన్నిఏర్పాటు చేసి ఆ భవనానికి జయశంకర్ భవన్ అని నామకరణం చేస్తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జయశంకర్ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు ఆచార్య ఎన్.లింగమూర్తి, ట్రస్టు కార్యదర్శి డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడారు. సభ ప్రారంభంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వక్త సాహును విశ్వవిద్యాలయం తరుపున శాలువా జ్ఞాపికతో సన్మానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచర్యా బి.వెంకట్రామరెడ్డి వందన సమర్పణ చేశారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎన్.రాములుతోపాటు బోధన బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ సార్‌ని ఆదర్శంగా ప్రతీ ఒక్కరూ తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి



**వరంగల్ కలెక్టరేట్, ఆగష్టు 06, ప్రభాతవార్త:** ఆచార్య జయశంకర్ సార్ 88వ జయంతి సందర్భంగా వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి వెనుకబడి పోతుందని ఆవేదన చెంది తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్‌సార్ అని అన్నారు. ఆచార్య జయశంకర్ సార్‌ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులు సంక్షేమ పథకాలు ప్రజలకు దరిచేరే విధంగా పట్టుదలతో పనిచేయాలని తెలిపారు. అంతకుముందు వరంగల్ ఏకశిలా పార్క్ వద్ద ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి జీహెచ్‌ఎంసీ కమీషనర్ ప్రావీణ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీవాత్సవ కోట, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ ఆర్డీఓ మహేందర్ జి, కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధన కోసం ఉద్యమ చైతన్యాన్ని రగలించిన వ్యక్తి జయశంకర్

- జిల్లా కలెక్టర్ కె. శశాంక



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ చైతన్యాన్ని రగలించిన సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తిప్రధాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి జయశంకర్ అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు రమాదేవి, సూర్యనారాయణ, సన్యాసయ్య, కొమురయ్య, వెంకట రమణ ఉన్నారు.

# కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం



**నర్సంపేట, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఈ నెల 6న జన్మదిన వేడుకలు నిర్వహించాలని స్థానిక కమీషనర్ వెంకటస్వామి సర్క్యూలర్ జారి చేయడంతో ఇట్టి విషయంపై శనివారం ఎమ్మెల్యే పెది సుదర్శన్‌రెడ్డి కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫేసర్ స్వర్గీయ ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఆగస్టు 6న నిర్వహిస్తారు. గత నాలుగు సంవత్సరాల నుండి స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సైతం ఇదే తేదిన నిర్వహిస్తున్నారు. కాగా స్థానిక మున్సిపల్ కమీషనర్ వెంకటస్వామి శుక్రవారం రోజున ఒక సర్క్యూలర్ జారి చేశారు. తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ పుట్టిన రోజు వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కూడా నిర్వహిస్తామని, ఇందుకు కౌన్సిలర్లు, సిబ్బంది తప్పక హాజరుకావాలని సర్క్యూలర్ జారి చేశారు. దీంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు కమీషనర్ నిర్ణయాన్ని తప్పు పట్టారు. ఇట్టి విషయమై పెద్ది సుదర్శన్‌రెడ్డి కమీషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పుట్టిన రోజు వేడుకలకు సరూ క్యులర్ జారి చేయడం ఏమిటని ఇలాంటి సందర్భాలు పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు.

**పొరపాటు జరిగింది:** ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ప్రభుత్వ అధికారిగా సరూ క్యులర్ జారి చేయడంలో పొరపాటు జరిగిందని కమీషనర్ వెంకటస్వామి తెలిపారు. తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ పుట్టిన రోజు సందర్భంగా జారి చేసిన సర్క్యూలర్‌లో స్థానిక ఎమ్మెల్యే పుట్టిన రోజుకు కూడా హాజరుకావాలని పొరపాటున ముద్రించామని ఇది పొరపాటుగా భావించి తిరిగి రెండో సర్క్యూలర్‌ను కూడా జారి చేశామని కమీషనర్ తెలిపారు.

# ఉద్యమ స్ఫూర్తి ప్రధాత ఆచార్య జయశంకర్



## నగర మేయర్ గుండు సుధారాణి

**వరంగల్, ఆగస్టు 06, ప్రభాతవార్త**

తెలంగాణ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళురల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించాలనే సంకల్పంతో నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పట్ల కోనసాగుతున్న వివక్షను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రషీద్, సిపి వెంకన్న, ఎస్ఈ సత్యనారాయణ, సెక్రెటరీ విజయలక్ష్మి, పీఆర్ఓ ఆయూబ్ అలీ, ఈఈ శ్రీనివాస్, ఎం హెచ్ఓ రాజేష్, డిసిపి ప్రకాష్ రెడ్డి, ఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్, డీఈలు ఆర్ఓలు అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### టీఎన్‌జీఓస్ ఆధ్వర్యంలో

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త భావితరాలకు ఆచరనీయుడని వరంగల్ జిల్లా టీఎన్‌జీఓస్ అధ్యక్షుడు గజ్జల రామ్ కిషన్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వరంగల్ చౌరస్తాలోని విగ్రహానికి టీఎన్‌జీఓస్ యూనియన్ వరంగల్ జిఆల్ల పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కోల రాజేష్ కుమార్, కార్యదర్శిగాజ వేణుగోపాల్, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉపాధ్యక్షులు గద్దల రాజు, మురళీధర్‌రెడ్డి సిటీ అధ్యక్షుడు వెలిశాల రాజు, కార్యదర్శి రవికుమార్, చిరంజీవి, నాగేశ్వర్ రావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

### భీమదేవరపల్లిలో

మండల కేంద్రంలో జయశంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం రోజున జయశంకర్ జన్మదిన వేడుకలు ఎంపీడీఓ ఎల్ భాస్కర్ ఏర్పాటు చేయగా జడ్పీటీసీ వంగ రవి ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ జిల్లా అధ్యక్షులు షరీఫుద్దీన్ ఏపీఓ కుమారస్వామి వంగర ఎంపీటీసీ సులోచన తదితర మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### హసన్‌పర్తిలో

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు భీమారం మెయిన్ రోడ్ మండలంలోని 55వ డివిజన్ తెరాస పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు పాల్గొని సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అతికం రవీందర్ గౌడ్ భీమారం తెరాస అధ్యక్షులు రాయికంటి సురేష్ కుమార్, జిల్లా రైతుబంధు సభ్యులు సంగాల విక్టర్ బాబు, ఎర్రగట్టు దేవస్థాన చైర్మన్ చింతల లక్ష్మణ్, తెరాస సీనియర్ నాయకులు నాయకపు శ్రీనివాస్, పోగుల రమేష్, దేశిని వీరన్న, ముచ్చ వెంకటస్వామి, గజాల గోవర్ధన్, ఎస్సీ ఈ సెల్ అధ్యక్షుడు మామిండ్ల రవీందర్, డివిజన్‌యూత్ అధ్యక్షుడు గుంజేసాయి, డైరెక్టర్స్ కంచర్ల త్యాగరాజు, దేశిని భారత్, తెరాస నాయకులు సంగాల రాజమౌళి, ఉప్పు రమేష్, భూర కిట్టు ఉపాధ్యక్షులు టీఆర్కే రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగాల శంకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవర సమ్మయ్య, సోషల్ మీడియా గడ్డం భరత్ తెరాస నాయకులు పాల్గొన్నారు.











### కమీషనరేట్ కార్యాలయంలో

తెలంగాణ సిద్ధాంత కర్తగా ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను వరంగల్ పోలీస్‌కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ఆచార్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్, అదనపు డీసీపీలు వైభవ్ గైక్వాడ్, సంజీవ్ సురేశ్, ఏసీపీలు ఆర్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### డీఎంహెచ్ఓ కార్యాలయంలో

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మదినాన్ని పురస్కరించుకుని వరంగల్ వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజీపేట వెంకటరమణ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ అనిల్ కుమార్, ఆఫీస్ సూపరింటెండ్ చంద్రకళ, కార్యాలయ సిబ్బంది త్రివేణి రాధిక, రజనీకాంత్, శ్రీనివాస్, పాలకుర్తి సదానందం, విద్యాసాగర్ రెడ్డి, అంజాద్ అలీ, డీపీఓ అర్చన, నితిన్ సీహెచ్ఓ వెంకటేశ్వర్లు, ప్రకాష్ రెడ్డి,నాగరాజు సుష్మిత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

### నడికూడలో

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నడికూడ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ ఊర రవిందర్ రావు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సర్పంచ్‌తో పాటు టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి గ్రామ వార్డు సభ్యులు,టీఆర్ఎస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.




# కూలి అయిన రేషన్ డీలర్

**భీమదేవరపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త**



తహశీల్దార్ కార్యాలయం ముందు రేషన్ డీలర్ కూలి అయ్యాడు. శనివారం మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలు నిరవధిక సమ్మె పాల్గొనడంతో అందుబాటులో లేకపోవడంతో రేషన్ షాపులకు ఎలక్ట్రానిక్ తూకాలు లారీలో రాగా దిగుమతి చేసుకొనుటకు మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు చాంద్ పాషా కూలిగా మారాడు.

# దామెరలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**ఎల్కతుర్తి, ఆగస్టు 06, ప్రభాతవార్త**

మండలంలోని దామెర గ్రామంలో శనివారం అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు అతి శ్రేష్టమైనవని పుట్టిన పాపకు వెంటనే పాలుతాగించడం శ్రేయస్కరమన్నారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్‌లోకి వచ్చి పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి హెల్త్ చెకప్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సాతూరి ప్రేమలత గడ్డం కౌసల్య త్రివేణి రేవతి శ్యామల మెడికల్ ఆఫీసర్ అనూజ ఏఎన్ఎం ఆశాలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

# సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పోరేటర్



**మామునూర్, ఆగస్టు 06, ప్రభాతవార్త**

మామునూర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ క్రాంతి కుమార్‌ను 43వ డివిజన్ కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిశాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.డివిజన్ అధ్యక్షుడు అక్కనపెల్లి స్పందన్ గౌడ్, డివిజన్ యూత్ అధ్యక్షుడు జన్ను భరత్, ఖిలావరంగల్ పీఏసీఎస్ డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ డివిజన్ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు బీఎస్పీ పార్టీ మద్దతు

## డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించాలని బీఎస్పీ పార్టీ డిమాండ్



**ఎల్కతుర్తి, ఆగస్టు 06, ప్రభాతవార్త**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు హుస్నాబాద్ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో వీఆర్ఏలకు మద్దతు ప్రకటించి వంటా వార్పును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కో ఆర్డినేటర్ డేగల వెంకటేశ్వర్లు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ పెండ్యాల బాబు ఎనగందుల శంకర్ వేల్పుల రాజు ఆరేపల్లి సుధాకర్ రవీందర్ బొల్లంపల్లి రాజు వెంకన్న సంపత్ మొదలగు వారు వీఆర్ఏలకు మద్దతుగా నిరసణగా మండల కేంద్రంలో కొంత వరకు చేసినారు పాల్గొన్న వీఆర్ఏల అధ్యక్షులు కలబోసు విష్ణుమూర్తి దొంతి ఈశ్వరి కట్కూరి ఉపేందర్ గంజి నరసింహులు బొంకూరి రవీందర్ గూడెపు రమేష్ కర్రే స్వాతి గొర్రె మైనిక గొర్రె వీరస్వామి, ఓనుగంటి సంధ్య, సీ అనిత నర్మద చంద్రకళ, తదితర వీఆర్ఏలు బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీఎన్ఆర్‌కేఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జిల్లా అధ్యక్షుడు వేముల కొండ సంపత్

**మామునూర్, ఆగస్టు 06, ప్రభాతవార్త**

బీఎన్ఆర్‌కేఎస్ వ్యవస్థాపకుడు రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల అయిలయ్య ఆదేశాల మేరకు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు వేముల కొండ సంపత్ పిలుపు మేరకు జిల్లాలో పలు చోట్ల బీఎన్ఆర్‌కేఎస్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వేడుకల్లో భాగంగా హన్మకొండ జిల్లా కార్యాలయంలో సంపత్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి కాళేశ్వరం రాజేందర్, యాదగిరి నర్సింహులు సంపత్, అజీముద్దీన్, బిక్షపతి పలువురు కలిసి జెండా ఆవిష్కరించారు. అలాగే వనమాల కనపర్తిలో జిల్లా ఉపాధ్యక్షులు మూలవీరు నర్సింహులు, జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల భిక్షపతి సమక్షంలో గ్రామ అధ్యక్షుడు వల్లెపు రమేష్, మణికంఠ, కొండపర్తిలో మునిగాల సాయిలు, భీమదేవరపల్లిలో జిల్లా ఉపాధ్యక్షుడు పూసల సంపత్, యాదగిరి సమక్షంలో ఎన్ రాజ, ఎల్కతుర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరి అయిలయ్య సమక్షంలో అంబాల సంపత్, ధర్మసాగర్ లో వేముల కొండ సంపత్, జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో బీఎన్ఆర్‌కేఎస్ ఆవిర్భావ దినోత్సవ జెండా ఎగురవేసి పండగ వాతావరణం తలపించేలా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## మాదంశెట్టి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్



**జనగామ కల్చరల్, ఆగస్టు6, ప్రభాతవార్త:**
ప్రముఖ ఇండస్ట్రీ వ్యాపార వేత్త మాదంశెట్టి లక్ష్మీనారాయణ కుటుంబాన్ని టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణరాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పరామర్శించారు. ఐవీఎఫ్ జనగామ జిల్లానాయకులు మాదంశెట్టి రమేస్ చంద్ర అను ఐస్‌క్రీం కంపెనీ వారి మాతృమూర్తి మాదంశెట్టి అన్నపూర్ణ మరణించగా విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పరామర్శించినట్లు తెలిపారు. వీరితోపాటు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్‌కుమార్‌గుప్తా, జిల్లానాయకులు నాళ్ల మధు, యూత్ విభాగం పట్టణ అధ్యక్షుడు తాడూరి సంతోష్, రాజు, రమేష్, చంద్రశేఖర్, కిరణ్ ఉన్నారు.

## పాలకుర్తిలో సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలు



**పాలకుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త:**
కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతి వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం భారతీయ జనతాపార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో రాజీవ్‌చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర సుష్మాస్వరాజ్ పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్, నాయకులు రవి, సోమేశ్వర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**బచ్చన్నపేట, ఆగస్టు6, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలో శనివారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో రూ.49వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బచ్చన్నపేట గ్రామానికిచెందిన లక్కిరెడ్డి నర్సిరెడ్డికిగ్రామ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, పార్టీ నాయకులు జిల్లెల మహేందర్‌రెడ్డి, బొమ్మెన సందీప్‌గౌడ్, చింతల వెంకటయ్య, సోషల్‌మీడియా కన్వీనర్ పడిగెల కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**జనగామ టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త:**
తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతి కార్యక్రమం జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించి నివాళులర్పించారు. ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు తాళ్లసురేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగనామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంకోసం అనునిత్యం తపిస్తూ ఉద్యమ కార్యాచరణకోసం అనుక్షణం పనిచస్తూ తెలంగాణనే ఊపిరిగా బ్రతికిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని నిర్వహించుకోవడం ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ వైస్‌చైర్మన్ మేకల రాంప్రసాద్, పట్టణకౌన్సిలర్లు ఎండి.సమద్, వాంకుడోతు అనిత, గుర్రం భూలక్ష్మి, పేర్నిస్వరూప, పాకరమ, మున్సిపల్ కో-ఆప్షన్ మసి ఉర్ రహమాన్, పట్టణ ఉపాధ్యక్షుడు బిజ్జాల నవీన్‌కుమార్, ఉల్లెంగుల సందీప్, రాజు, లాజర్, కిష్టయ్య, సోమేశ్వర , నాగరాజు, నీలయాదగిరి, గంగా తదితరులు పాల్గొన్నారు. అలాగే జనగామ మున్సిపల్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లిజయశంకర్ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో వైస్‌చైర్మన్ మేకలరాంప్రసాద్, కౌన్సిలర్లు, మేనేజర్‌రాములు, డీపీవో శ్రీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి సానిటరి ఇన్‌స్పెక్టర్ మధు, ఆర్ఐ రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఎంపీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ మేకల కళింగరాజు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోజడ్పీటీసి నిమ్మతి దీపికారెడ్డి, ఎంపీడీవో సంపత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:**

మండల కేంద్రంలోని టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగుకోట్ల ప్రజలలో ఉద్యమచైతన్యాన్ని రగిలించిన తెలంగాణ సిద్ధాంతకర్త స్ఫూర్తిప్రధాత జయశంకర్‌సార్ అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ ధరావత్‌జ్యోతి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, స్థానిక ఎంపీటీసీ కుందూరు విజయలక్ష్మి అమరేందర్‌రెడ్డి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి కైరోజు సత్యనారాయణ, మండల మహిళ అధ్యక్షురాలు జక్కుల విజయమ్మ, సీనియర్ నాయకులు చెంచురాజిరెడ్డి, ప్రేమ్‌కుమార్, సతీష్, ఉపసర్పంచ్ బోయిని రమేష్, నాయకులు పాల్గొన్నారు.

**-లింగాలఘణపురంలో..:**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని లింగాలఘణపురం మండలకేంద్రంలో మండలపార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఎంపీపీ కార్యాలయంలో జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో,ఎంపీవో మల్లికార్జున్, వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు కేమిడి యాదగిరి, మల్లేశం, కవితవెంకటేశ్, బాలరాజుగౌడ్, వీరయ్య, గంగాధర్, శ్రీహరి పాల్గొన్నారు.

**- స్టేషన్‌ఘన్‌పూర్‌లో..:**

ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతిని పురస్కరించుకుని డివిజన్‌కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీకందుల రేఖ గట్టయ్య, అలాగే ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో శనివారం జయంతి వేడుకలను మారపాకరవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్‌సార్ ఆశయ సాధనకుప్రతీ ఒక్కరు కృషిచేయాలని రవి కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సింగపురం దయాకర్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, గుర్రం రాజు, బెల్లపు వెంకటస్వామి, వార్డుసభ్యురాలు బొల్లు లక్ష్మి, జిల్లానాయకులు మాదిరెడ్డి రాఘవరెడ్డి, ఏసుబాబు, కనకంగణేష్, గాదెరాజుపాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తాటికొండ సురేష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ జయశంకర్‌సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏవో ఏదునూరి సత్యనారాయణ, ఉపసర ్పంచ్ నీల అయిలయ్య, వార్డుసభ్యులు, నరేందర్, వేణు, డిప్యూటీ తహసీల్దార్ రామారావు, ఆర్ఐలు రవీందర్,అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

**- బచ్చన్నపేటలో..:**

తెలంగాణ రాష్ట్రసాధనకు పోరుబాట చూపిన సిద్ధాంత కర్త ప్రొఫెసర్‌జయశంకర్ సార్ జయంతి సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఆయన చిత్రపటానికి జనగామ జిల్లా రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రిరమణారెడ్డి, ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, గ్రామసర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.షబ్బీర్ అహ్మద్, ఎంపీటీసీలు వాలవణ్య, కర్ణాల వేణుగోపాల్, మండల యూత్‌అధ్యక్షులు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, పార్టీ నాయకులు జిల్లెల మహేందర్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, రాజేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, సాయిరెడ్డి, వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- పాలకుర్తిలో..:**

ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకలను మండలంలోని పాలకుర్తి, బమ్మెరలో ఘనంగా నిర్వహించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో, టీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో, విశ్వబ్రాహ్మణసంఘం దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పాల్‌సింగ్, డీటీ హరిప్రసాద్, తెరాస మండలపార్టీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, జడ్పీ కో-ఆప్షన్‌సభ్యుడు మదార , సర్పంచ్ వి.యాకాంతరావు, మండలపార్టీ కార్యదర్శి ఎం.ఎల్లయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్, కత్తుల యాకయ్య, లక్ష్మణ్, పాముశ్రీనివాస్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు యాకస్వామి, రవీంద్రచారి, ఉప్పలాచారి, సోమేశ్వర్, పోతన సాహిత్యవేదిక సభ్యులు భుజేందర్, దివ్యాంగులసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంద ఎల్లయ్య, సోమయ్య, నర్సయ్య, రత్నాకర్‌పాల్గొన్నారు.

**- జఫర్‌గడ్‌లో..:**

జఫర్‌గడ్ ఎంపీపీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్‌సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ రడపాక సుదర్శన్ పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లో జయశంకర్‌సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, హిమ్మత్‌నగర్ ఎంఈటీసీ యార నీలమ్మసోమిరెడ్డి,తెరాస మండల నాయకులు నల్లబోయిన రాజు, కార్యాలయ సిబ్బంది రమాదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.










## ఖాతాదారులు, వ్యాపారుల
# చెంతకు యూనియన్ బ్యాంక్



**జనగామ టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త:**
మారుతున్న పరిస్థితులలో దేశ అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న చిన్న, మధ్యతరగతి, వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకోసం యూనియన్ బ్యాంక్ అన్ని ప్రయత్నాలు చేసు ందని బ్యాంక్ ఉన్నతాధికారి శివప్రసాద్ అన్నారు. యూనియన్ దేశవ్యాప్త ఎం.ఎస్.ఎల్.ఈ అవుట్‌రీచ్ క్యాంపు యూనియన్ బ్యాంకు నెహ్రూపార్కులో నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఖాతాదారుల శ్రేయస్సే బ్యాంకు ధ్యేయమని అన్నారు. ఈసందర్భంగా బ్యాంక్ ఉన్నతాధికారి శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ బ్యాంక్‌కు సంబంధించి అనేక పథకాలు వ్యాపారస్తులకు, అన్నివర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుస్తుందని అన్నారు. బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా బ్యాంక్‌ను ఆదరిస్తున్న ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రనజల సేవలో బ్యాంక్ సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఖాతాదారులు, ఇతర బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**మల్హర్‌రావు, ఆగష్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ 88వ జయంతి వేడుకలను మండలకేంద్రంలోని తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలతో పాటు తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళశాల, ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల్లో శనివారం ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వల్లెంకుంట ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను వినూత్నంగా నిర్వహించారు. విద్యార్థులతో జేయస్‌కే ఆకారంలో కూర్చోబెట్టడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ స్పూర్తి ప్రదాతగా తెలంగాణ రాష్ట్ర ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహనీయుడు జయశంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, యంపిడిఓ నరసింహమూర్తి, ఎంపిఒ విక్రమ్, సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, సిద్ది లింగమూర్తి, పులిగంటి మమత, ఉపసర్పంచ్ మమత, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ కళశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, ప్రవీణ్, వెంకట్, కరుణాకర్, స్వరూప, నరేష్, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.








# గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్



**మహాముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ అన్నారు. శనివారం మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో పాలకవర్గం సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల మీన-బాపు, పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు పి.వీరస్వామి, కే.సమ్మయ్య, జి.శ్రీనివాస్, ఏ.రాజయ్య, పి.సువర్ణ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు ఉపాధ్యాయ సంఘాల సంఘీభావం




**కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె శనివారంకు 13వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఉపాధ్యాయ సంఘం డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జనగామ కరుణాకర్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిట్ పరిషత్ గద్దం లక్ష్మయ్య, ఎస్టియు మండల అధ్యక్షుడు హట్కర్ రమేష్,ఆర్‌యుపిపి అధ్యక్షులు ఆలోత్ ప్రతాప్‌లు పాల్గొని వీఆర్‌లకు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సిఎం కేసిఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వీఆర్ఏలంతా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారని అన్నారు. రూ.10,500జీతంతో బ్రతకడం ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో చాల కష్టమన్నారు. వెంటనే వీఆర్ఏల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో వీఆర్ఏల న్యాయ పోరాటంలో ఉపాధ్యాయ సంఘాలు మద్దతు ఉంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏల జిల్లా కో-ఛైర్మన్ బందెల జితేందర్, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

# తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన



**మహముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలంలోని నిమ్మగూడెం, మీనాజీపేట గ్రామాలలో శనివారం అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తల్లిపాలతోనే రోగనిరోధక శక్తి పెంపొందుతుందని అన్నారు. శిశువు ఎదుగుదలకు ముఖ్యంగా తల్లిపాలే తోడ్పాటునిస్తాయని కావున పుట్టిన ప్రతి శిశువుకు తల్లిపాలు పట్టించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు కండెల ప్రమీల, ముత్యాల రాజు యాదవ్, అంగన్‌వాడీ కార్యకర్తలు కంకణాల మల్లీశ్వరి, కాంతల భారతి, బండి శిరీష, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# 'హర్ ఘర్ తిరంగా'

## అంటూ ఇంటింటా మువ్వన్నెల జెండా..

### కాటారం ఉప తపాలలో రూ.25కే జాతీయ జెండా




**కాటారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

భారతావని 75వ స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకుంటున్న సందర్భ:గా 'హర్ ఘర్ తిరంగా' అంటూ ఇంటింటా మువ్వన్నెల జెండా ఎగురవేసేందుకు దేశం పిలుపునివ్వడం తెలుగు జాతికి పింగళి వెంకటయ్య సాధించి పెట్టిన గౌరవం అని సామాజిక సేవకులు కొట్టె సతీష్, పున్నం సుమన్, సముద్రాల రాజు తెలిపారు. భారత జాతీయ పతాక రూపకర్త, తెలుగుజాతికి కీర్తి కెరటం పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా మహనీయునికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయోద్యమంలోనే కాకుండా విద్య, శాస్త్రీయ రంగాలలోనూ దేశానికి సేవలందించిన పింగళి బహుముఖ సేవలను, దేశభక్తిని గుర్తు చేసుకున్నారు. ఈఉత్సవాలలో భాగంగా కాటారం ఉప తపాలా కార్యాలయంలో రూ.25కే జాతీయ జెండాను అందజేస్తున్నట్లు తెలిపారు. కావున మండల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# పిఎం కిసాన్ ఈకెవైసీ గడువు పెంపు

**మహముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

పిఎం కిసాన్ ఈకేవైసీ రైతులకు ఈకేవైసీ గడువును పెంచినట్లు మండల వ్యవసాయాధికారి కె.సతీష్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15వరకు ఈకేవైసీ గడువును పెంచినట్లు తెలిపారు. కావున 11విడతలు పిఎం కిసాన్ డబ్బులు వచ్చిన వారు, 12విడత డబ్బులు రావాలంటే తప్పనిసరిగా 14ఆగష్టు 2022 వరకు ఈకేవైసీ చేయించుకోవాలని తెలిపారు. లేనిచో 12వ విడుత డబ్బులు ఖాతాల్లో జమకావాలని తెలిపారు.

# బిడ్డ ఆరోగ్యానికి తల్లి పాలె ఎంతో శ్రేష్టం





**మల్హర్‌రావు, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు కొండంపేట, ఇప్పలపల్లి గ్రామ పంచాయతీల్లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమని, శిశువు ఎదుగుదలకు గల పోషకాలు తల్లిపాలు సమకూర్చుతాయని పేర్కొన్నారు. శిశువు రోగ నిరోధక శక్తిని పెంచి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సత్యనారాయణ, ఇప్పలపల్లి సర్పంచ్ అక్కల రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, బాలింతలు, గర్భిణీలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**మహముత్తారం, ఆగష్టు 6, ప్రభాతవార్త**

మహముత్తారం మండలకేంద్రానికి చెందిన గాడిపల్లి సడవలి మృతి చెందగా శనివారం దశదిన కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు హజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సడవలి మృతి చెందడం బాధకరమని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం, రూ.1000ఆర్థిక సహయం అందజేశారు. ఈపరామర్శలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇనుకొండ వెంకట్ రెడ్డి, పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి, జెడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, సర్పంచ్ జాడీ రాజయ్య, నాయకులు అశోక్, బద్రి రాజు, వావిల్లా మధూకర్, పుట్టల వెంకటేష్ ఉన్నారు.



# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు


## జయశంకర్ సేవలు మరువలేనివి



**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సేవలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ జాతికి అందించిన మహానీయ సేవలను ఎస్పీ గుర్తు చేశారు. భావితరాలకు ఆయన సేవలు గుర్తుంటాయని అన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీ రాములు, బోనాల కిషన్, ఇన్స్ పెక్టర్‌లు పెద్దన్నకుమార్, రాజిరెడ్డి, వేణు, సతీష్, డిపిఓ ఆయూబ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియా, సీసీ ఫసియోద్దిన్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జాగృతి ఆవిర్భావ వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి గణేష్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రొపెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జండాను ఆవిష్కరించారు.

అనంతరం టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్‌రెడ్డి మాట్లాడుతూ 2007లో తెలంగాణలో ఉన్నటువంటి సాంసృతి సాంప్రదాయాలను పరిరక్షించి ముందు తరాలకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో జయశంకర్ సార్ జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ జాగృతి స్థాపించటం జరిగిందని అన్నారు. అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉండటం కోసం తెలంగాణ జాగృతి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగీతి సాహిత్య విభాగం జిల్లా అధ్యక్షుడు కొల్గూరి సంజీవరావు, జిల్లా నాయకులు జాడీ అశోక్, పెరటి అభిలాష్‌రెడ్డి, గాజుల అరుణ్, బద్దెల వంశీ, సామల హరీష్, సుంకరి గోవర్ధన్, సందీఫ్‌గౌడ్, శ్రీనాద్, సాయికుమార్, కళ్యాణ్, సంతోష్ పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ రోడ్లపై వెళితే చర్యలు

**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేజీ వీల్స్ ట్రాక్టర్ వాహనదారులు బీటీ రోడ్లపైకి వచ్చి పాడు చేస్తే చర్యలు తీసుకుంటామని సీఐ సిహెచ్ రాజిరెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్ వాహనదారులు బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లు పాడు చేసినట్లు తమకు ఆయా గ్రామాలకు చెందిన వారు సమాచారం అందించాలని, రోడ్లపై ప్రయాణిస్తే ఫోటోలు తీసీ వాట్సప్ నెంబర్ 9440795253కి పంపాలని, అట్టి కేజీ వీల్స్ యాజమానులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో గల విగ్రహంకు జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర పాల్గొన్నారు. అదే విధంగా భూపాలపల్లి ముని స్పల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్తహరిబాబు, కౌన్సిలర్‌లు సిరుప అనిల్, ముంజాల రవీందర్, ముంజంపల్లి మురళీధర్, పిల్లలమర్రి శారదనారాయణ, రవికుమార్, ఎండి ఇరా ్పనీ, బి వజ్రమణి తదితరులు జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**-జయశంకర్ సేవలు మరువలేనివి**

**-జిల్లా ఎస్పీ జె.సురేందర్‌రెడ్డి**

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సేవలు మరువలేనివని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ తెలంగాణ జాతికి అందించిన మహానీయ సేవలను ఎస్పీ గుర్తు చేశారు. భావితరాలకు ఆయన సేవలు గుర్తుంటాయని అన్నారు. ఆయన జీవితం అందరికి ఆదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డీఎస్పీ రాములు, బోనాల కిషన్, ఇన్స్ పెక్టర్‌లు పెద్దన్నకుమార్, రాజిరెడ్డి, వేణు, సతీష్, డిపిఓ ఆయూబ్‌ఖాన్, సూపరెండెంట్ సోఫియా, సీసీ ఫసియోద్దిన్ పాల్గొన్నారు.

**-జయశంకర్‌కు నివాళులు**

తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ చిత్ర పటానికి టీబీజీకేఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ కొక్కుల తిరుపతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌రెడ్డి, సజ్జనపు స్వామి, ఆర్ నర్సింగరావు పాల్గొన్నారు.

**-జయశంకర్‌కు ఘన నివాళులు**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ జన సమితి ఆద్వర్యంలో జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. బాతాల రాజు భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నామాల శ్రీనివాస్, జనార్ధన్, రాజకుమార్, రవీందర్, కడపాక రవి, సయ్యద్ అబ్దుల్ కలాం పాల్గొన్నారు.

**-జయశంకర్ సర్‌కు నివాళులు**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ డి శ్రీరాం, డాక్టర్ రవికుమార్, డాక్టర్ ఉమాదేవి, డిఈఎంఓ శ్రీదేవి తదితర సిబ్బంది పాల్గొన్నారు.









**-జయశంకర్‌కు ఘనంగా నివాళులు**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జయశంకర్ విగ్రహం వద్ద తెలంగాణ సిద్ధాంత కర్త జయశంకర్ సార్‌కు టిఎన్‌జిఓ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓ జిల్లా అద్యక్షుడు బూరుగు రవి, కోశాధికారి దశరథ్, మెడికల్ అండ్ హెల్ ్త కాంట్రాక్ట్ వర్కర్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరి రావుల శ్యాంప్రసాద్, ఆయుశ్ డాక్టర్ అజయ్‌రెడ్డి, ఉద్యోగులు ప్రభాకర్, హసన్ పాల్గొన్నారు.

## ప్రగతి భవన్ ముట్టడి విజయవంతం చేయాలి

**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

ఆగస్టు 9న చలో ప్రగతి భవన్ విజయవంతం చేయాలని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ కోరారు. భూపాలపల్లి పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్ర అద్యక్షుడు రాంబాబు నాయక్ పిలుపు మేరకు ఈనెల 9న చలో ప్రగతి భవన్ కార్యక్రమంను చేపట్టడం జరిగిందని అన్నారు. పోడు సాగుదారుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని ఇందులో భాగంగా ఈ కార్యక్రమంను చేపట్టామన్నారు. 2005లో చట్టాన్ని అమలు చేసి ప్రతి ఎకరానికి పట్టాలు రైతుబందు ఇచ్చే వరకు పోరాటం ఆగదని పోడు సాగుదారులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, ఫారెస్ట్, పోలీస్ అధికారులు దాడులు నిలిపివేయాలని లేని పక్షంలో ఏజన్సీలో మరో పోరాటం తప్పదని అన్నారు. పోడు భూములకు



పట్టాలు ఇవ్వటంతో పాటు రైతు బందు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు బానోతు రాజునాయక్, నాయకులు మదుకర్‌నాయక్, రాకేష్, రాజు, శారద పాల్గొన్నారు.

## జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం

**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించటంలో తెలంగాణ ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆరోపిస్తూ శనివారం జయశంకర్ విగ్రహంకు వినతి పత్రంను అందజేసి నిరసన తెలిపారు. విఆర్‌ఏలు చేపట్టిన నిరాహార దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా జయశంకర్ విగ్రహంకు నిరసన తెలిపుతూ వినతి పత్రంను అందజేశారు. ఈ కార్యక్రమంలో తరాల రమేష్, కంది శిరీషరెడ్డి, వై సునిత, ఎం సంపత్, కూరపాటి రవీందర్, బందెల జితేందర్, సతీష్, రమేష్, రజిత, రమాదేవి, రవీందర్, మల్లేష్, సమ్మయ్య, మాల్యాల రాజు, మోహన్‌బాబు, రాజేష్, శ్రావన్ పాల్గొన్నారు.



## తల్లిపాల వారోత్సవాలపై అవగాహన



**భూపాలపల్లి, ఆగస్టు06, ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు సెగ్గెంపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆద్వర్యంలో శనివారం తల్లివారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంకు మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ ముఖ్య అతిధిగా హాజరు కాగా సిడిపిఓ అవంతి, సూపర్‌వైజర్ సీతాదేవి, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తల్లి పాల ఆరోగ్యం గురించి శిశువు ఎదుగుదల గురించి, వారు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు.

# కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం**

*మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

అసంఘటిత రంగాల కార్మికుల కోసం కనీస వేతన చట్టాన్ని ప్రభుత్వం అమలు చేయాలి భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టియు) జిల్లా



ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73 రకాల రంగాలకు సంబంధించిన కనీస వేతన జీవోలు పెండింగ్‌లో ఉండడం వల్ల లక్షలాది మంది కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు భాస్కర్ రెడ్డి, సంపత్, ఎండీ మౌలానా, అన్నారపు వినోద్, కార్తీక్, తదితరులు ఉన్నారు.

# వాగులో చిక్కుకున్న వ్యక్తులను రక్షించిన ఎస్సై

*దంతాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

చేపల వేటకు వెళ్లి వాగులో చిక్కుకున్న వ్యక్తులను ఎస్సై జగదీష్ రక్షించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని



రామవరం శివారులోని వాగులో చేపల వేటకు వెళ్లిన ఇద్దరు నీటి ప్రవాహంలో చిక్కుకుపోయారు. వారిలో గుగులోతు సురేష్ అనే యువకుడు సురక్షితంగా బయటపడగా మరో యువకుడు యాకేష్ వాగులో చిక్కుకుపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసు అధికారులకు సమాచారమందించారు. యాకేష్‌ను రక్షించేందుకు గ్రామస్తుల సహాయంతో ఎస్సై జగదీష్, పోలీస్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి తాడు సహాయంతో అతన్ని రక్షించారు. దీనిపై గ్రామస్తులు ఎస్సైకి ప్రశంసలు కురిపించి హర్షం వ్యక్తం చేశారు.

# అధికారులకు ప్రజా సమస్యలు పట్టవా

**- మండల సభకు హాజరు కాని అధికారులపై ఎమ్మెల్యే రెడ్యా ఆగ్రహం**

*దంతాలపల్లి, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

ప్రభుత్వం అనేక సంక్షేమాలను వివిధ శాఖల ద్వారా అమలు చేస్తుంటే ఆ పథకాలను ప్రజలకు చేరవేయుటలో అలసత్వం చూపకూడదని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి ఓలాద్రి ఉమ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మండల సభలో సమస్యల పరిష్కారం కోసం చర్చించడం జరిగిందని అయినా ఇప్పటివరకు పరిష్కారం కాకపోవటం బాధాకరమన్నారు. మండల సభకు అధికారులు రాకపోవడంతో ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ఇలాంటి సమయంలో మండల విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని తెలుపుతూ, ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలతో పాటు అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో గోవిందరావు, తహాశీల్దార్ కిషోర్ కుమార్, సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.




# ఉరి వేసుకొని వ్యక్తి మృతి

*కేసముద్రం, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

మద్యానికి బానిసై ఉరి వేసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కేసముద్రం స్టేషన్, సంతోష్ నగర్‌లో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిల వివరాల ప్రకారం సంతోష్ నగర్ కాలనీకి చెందిన కోరుపోజు యాదగిరి (50) మద్యానికి బానిసై భార్యతో తరచూ గొడవ పడేవాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం తన భార్యయైన శోభతో గొడవపడి కొట్టడంతో ఆమె తన పుట్టింటికి వెళ్లిపోయింది. శనివారం ఉదయం మద్యం తాగిన యాదగిరి మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో వేలాడదీసిన ఇనుప సువ్వకు నైలాను తాడు వేసి ఉరివేసుకున్నాడు. సమీపంలో ఉన్నవారు గమనించి వెంటనే అతన్ని బయటకు తీయగా అప్పటికే మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య శోభ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# జయశంకర్‌కు ఘననివాళి

*కేసముద్రం, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో శనివారం



ఎండీవో రోజారాణితో కలిసి ఎంపిపి వోలం చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్ చూపిన మార్గం ఉద్యమ పాఠాలు చైతన్యం యావత్ తెలంగాణ సమాజం గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపో తారన్నారు. వారు ఆశించినట్లుగానే స్వయం పాలన సాకారమై సిఎం కేసీఆర్ నాయకత్వంలో దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు గుగులోతు వీరునాయక్, కృష్ణమూర్తి, శ్రీను, వీరేష్, మహేందర్, తదితరలు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో మృతి చెందిన కార్మికుడు

*కేసముద్రం, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

విద్యుద్ఘాతంతో ఎం. సింగ్ అనే కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని మహ్మూద్ పట్నంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మహ్మూద్ పట్నం గ్రామంలో ఒక ఇంట్లో సీలింగ్ రేకులను తరలిస్తున్న క్రమంలో విద్యుద్ఘాతానికి గురై ఉత్తరప్రదేశ్‌కు చెందిన గృహ నిర్మాణ కార్మికుడు ఎం. సింగ్ (28) ప్రమాదవశాత్తు మృతి చెందారు. వెంటనే అతన్ని మండలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలిస్తుండగా



మార్గ మధ్యంలో మృతి చెందారు. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుడి స్వస్థలం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రా జిల్లా కోరార గ్రామమని తెలిపారు.

# తాటిచెట్టు మీద నుండి పడి వ్యక్తి మృతి

*కేసముద్రం, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

తాటిచెట్టు మీద నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికులు నరేటి భిక్షం (50) రోజువారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు జారి కింద పడడంతో భిక్షం అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.






# తెలంగాణ చిన్నమ్మ సుష్మాస్వరాజ్‌కు ఘన నివాళులు

**- బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య**

*తొర్రూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని బిజెపి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య ఆమె చిత్రపటానికి



పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. శనివారం బస్టాండు సెంటర్‌లో పట్టణాధ్యక్షులు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుతూ సుష్మాస్వరాజ్ సహకారంతో తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ సాకారమైందని, గల్లీ నుండి డిల్లీ వరకు బిజెపి ఒకే మాట, ఒకే బాటగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కట్టుబడి ఉందన్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా సుష్మస్వరాజ్ తెలంగాణ రాష్ట్ర బిల్లు పొందేవరకు ఎనలేని కృషి చేసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పరిపాటి రాంమోహన్ రెడ్డి, రచ్చ కుమార్, కౌన్సిలర్ కొలుపుల శంకర్, కస్తూరి పూలేందర్, మంగళంపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, రాయపురం రాజ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, జలగం రవి, సర్వే నాగరాజు, గట్ల భరత్, కొండా యాకన్న, నడిగడ్డ సందీప్, సిహెచ్ శ్రీనివాస్, మహేష్, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ సార్ జయంతి వేడుకలు

*చిన్నగూడూరు, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

సమస్యల పరిష్కారం కోసం గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్న వీఆర్‌ఏలు శనివారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం



ముందు తెలంగాణ ఉద్యమ కెరటం సిద్దాంత కర్త జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వీఆర్‌ఏల సంఘం జేఏసీ మండల కన్వీనర్ జంపాల సురేష్, అధ్యక్షులు అక్బర్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో వీఆర్‌ఏల సమస్యలను పరిష్కారం చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, సతీష్, జెట్టి నర్సయ్య, బుచ్చిరాములు, హరీష్, నవీన్, విజయ, హుస్సేన్‌బి, నర్సమ్మ, వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# క్రీడా రంగానికి పెద్ద పీట

**- వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి**

*మరిపెడ, ఆగస్టు 06, ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగానికి పెద్ద పీట వేస్తూ మండలంలోని సుమారు అన్ని గ్రామాలు క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తున్నారని వైస్ ఎంపీపి గాదె అశోక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నీలికుర్తి, చిల్లంచర్ల గ్రామాలలో క్రీడా మైదాన ఏర్పాటుకు హద్దులు కేటాయించి అనుమతి పత్రాలను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో రాణించాలన్నారు. క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

# ఇనుగుర్తిలో కలుపాలని రాస్తారోఖో



**నెల్లికుదురు, ఆగష్టు 6,ప్రభాతవార్త** మండలంలోని మేచరాజుపెల్లి గ్రామాన్ని ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన మండలం ఇనుగుర్తి మండలంలోని కలుపాలని మేచరాజుపెల్లి గ్రామానికి చెందిన వివిద పార్టీల నాయకులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో శనివారం తొర్రూరు-మహబాద్ రోడ్డుపై రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు జంగ వంశీ యాదవ్,పర్నే ప్రభాకర్‌రెడ్డి, కొమ్మినేని సందీఫ్ పటేల్,కోటగిరి అరుణ్‌లు మాట్లాడుతూ... నెల్లికుదురు మండలానికి మేచరాజుపెల్లి మారుమూల దాదాపు 15కిలో మీటర్ల దూరం ఉంటుందని,కానీ నూతనంగా ఏర్పాటు చేసిన మండల కేవలం కూతవేటు దూరంలో 5కిలో మీటర్లు మాత్రే ఉండి, గ్రామప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కృషితో ఏర్పాటైన మండలం ఇనుగుర్తిలో ఎమ్మెల్యే దయతలచి మాగ్రామాన్ని ఇనుగుర్తి మండలంలోని చేర్చి, నెల్లికుదురు మండలం నుండి విముక్తి కలిగించాలని వేడుకుంటున్నారు. గ్రామానికి చెందిన బడా నాయకులు కొందరూ మండలం మారితే ఆధార్‌కార్డు మారుంది, రేషన్‌కార్డు మారుంది, డివిజన్ దూరంగా అందుబాటులో లేకుండా ఉంటుందని మాయమాటలు చెప్పి మభ్య పెడుతున్నారని ఆరోపించారు. తక్షణమే నాయకులు ఈలాంటి కుటీల రాజకీయ కుట్రలను మానుకుని గ్రామప్రజల సౌలభ్యం కోసం ఇనుగుర్తి మండలంలో విలీనంనకు కలిసి రావాలని హెచ్చరించారు. రాస్తారోఖో సందర్భంగా రాకపోకలు నిలిచిపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి రాస్తారోఖోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకటేశ్వర్లు, నాయకులు కేదారి, ఐలయ్య, వెంకటేశ్వర్లు, కోటగిరి మురళి, యాకయ్య, అనీల్,రాజేష్ నాయక్, ప్రశాంత్, సుధాకర్, నాగరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ద్రోహం చేయడం తగదు



**నెల్లికుదురు, ఆగష్టు 6,ప్రభాతవార్త** కాంగ్రేస్ పార్టీకి ద్రోహం చేయడం తగదని,కన్నతల్లిలాంటి కాంగ్రేస్ పార్టీని కపాడుకోవడానికి ప్రతి కార్యకర్త నడుం బిగించాలని నెల్లికుదురు పిఏసిఎస్ డైరెక్టర్ గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంగ్రేస్ పార్టీ అన్ని విదాలుగా పదవులు ఇచ్చి పెద్దవాన్ని చేశాక,పార్టీని వీడి మరోపార్టీ మతతత్వ పార్టీ బిజేపిలో చేరడం కేవలం ఆయన ఆస్తులను కాపాడుకోవడానికి మాత్రమే అన్నారు. పార్టీ బలోపేతం కోసం ఆహార్నీషలు కృషి చేస్తున్న పిసిసి రేవంత్‌రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రేస్ పార్టీ నాయకులు, ప్రజల అండదండలతో బారీ మేజారీటితో గెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు బాస్కర్ నాయక్,ఎల్‌ఎచ్‌పిఎస్ మండల అధ్యక్షులు దేవెందర్ నాయక్, రత్తిరాంతండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సురేష్ నాయక్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొ.జయశంకర్ జయంతి

**పెద్దవంగర,ఆగష్టు 06,ప్రభాతవార్త** తెలంగాణ సిద్దాంతకర్త,ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ అని విశ్వకర్మ సంఘ రాష్ట్ర నాయకులు బోగోజు భద్రయ్య చారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో మండల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జయంతి వెడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ తన జీవితాంతం కష్టపడ్డారని పేర్కొన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి నిరంతరం కృషి చేశారని, ఆశయాల సాధనకు చిత్తశద్ధితో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సూచనలు,



సలహాలు భవిష్యత్ తరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భిక్షపతి, కవిరాజు, భాస్కర్ , వెంకన్న, శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్‌ల ఆత్మ గౌరవ భవన నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి



**నర్సంపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త** గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రమేష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు భీమా సౌకర్యం కల్పించడాన్ని వ్యతిరేకించడం లేదని,నేతన్ల వృత్తి కన్నా గీత వృత్తి ప్రమాదకరమైందన్నారు.గౌడ్‌ల ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని,భవనానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు.గౌడ భవనాన్ని ట్రస్టుగా కాకుండా సొసైటీగా మార్చాలని,ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాలా బైలా తయారు చేయాలనీ,ఏజెన్సీలోని గీత కార్మికులకు ఎస్టీలుగా గుర్తించి,లైసెన్స్‌లు ఇవ్వాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బత్తిని భాస్కర్‌గౌడ్, కోల వెంకటేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, రవీందర్ గౌడ్, రాజు గౌడ్, శ్రీ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



**నర్సంపేట,ఆగష్టు 6, ప్రభాతవార్త** మన అమూల్యమైన రక్తదానం మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉపయోగపడుతుందని అడీషనల్ కలెక్టర్ హరిసంగ్ అన్నారు. శనివారం తల సేమియా భాధితుల కొరకు రక్తదాన శిబిరాన్ని నర్సంపేట పోలిసులు నిర్వహించారు.నర్సంపేట పట్టణంలోని సిటీజన్ క్లబ్ ఆవరణలో నర్సంపేట సబ్ డివిజన్ పోలిస్ శాఖ ఆధ్వర్యంలో తల సేమియా బాధితుల కొరకు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.మఖ్య అతిథిలుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ హరిసంగ్, ఎసిపి సంపత్ రావు, మున్సిపల్ చైర్మన్ గుంటీ రజినీ కిషన్ హాజరై ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ పులి రమేష్ గౌడ్, దుగ్గొండి సిఐ సూర్యప్రసాద్, నర్సంపేట డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విఆర్ఏల డిమాండ్లను పరిష్కరించాలి



**నెల్లికుదురు, ఆగష్టు 6,ప్రభాతవార్త** ప్రభుత్వం విఅర్ఏల డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం ఈ మేరకు టిపిటిఎఫ్‌శాఖ ఆధ్వర్యంలో విఅర్ఏల సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసిఅర్ ప్రకటించినా నేటి వరకు అమలు చేయకపోవడం బాధాకరం అనా న్నరు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి విఅర్ఏ సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజు,ఉదయ్,కిరణ్ కుమార్,సమ్మరాజు,కుమార్‌లతోపాటు విఅర్ఏలు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలను వెంటనేపరిష్కరించాలి

**నర్సంపేట, ఆగష్టు 6, ప్రభాతవార్త** వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె పట్టణంలో శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. తెలంగాణ సిద్దాంతకర్త ప్రొ.జయశంకర్‌సార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంటనే పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేసి, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులను నియమించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు పాల్గొన్నారు.

### చెన్నారావుపేటలో.....

సమ్మెకు మద్దతు ఇవ్వాలని శనివారం పలు ఉపాధ్యాయ సంఘాలకు



వినతిపత్రం అందించారు. ఈ మేరకు పిఆర్‌టియు, డిటిఎఫ్ ఇతర ఉపాధ్యాయ సంఘాలను కలిసి తమ సమ్మెకు అండగా నిలువాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ శీలం రాజు, జనరల్ సెక్రటరి బొల్లపెల్లి రాజశేఖర్, చాగంటి శివకోటి, శోభారాణి, స్రవంతి, రమేష్, సునిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రజకులకు రజకబంధు వర్తింపజేయాలి

**పెద్దవంగర,ఆగష్టు 06, ప్రభాతవార్త**



రజకులకు రజకబంధు వర్తింపజేయాలని రజక సంఘ మండల అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి ఒ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడే రజకులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.ప్రతి కుటుంబానికి ఉచిత కరెంటు మీటరకు నిర్ణత గడువు ఇచ్చినందున కోంతమంది అర్హులైనారని కోంతమంది దరాఖాస్తు చేసుకోలేకపోయారని ఆవేవన వ్యక్యం చేశారు.ఉచిత మీటరకు గడువు పెంచి రజకులకు అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు.

# జయశంకర్ చిత్రపటానికి వీఆర్ఎల వినతిపత్రం

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

తెలంగాణ సిద్దాంతకర్త దివంగత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 88వ జయంతిని పురస్కరించుకొని వీఆర్ఎలు తమ సమస్యలపై ఆయన చిత్రపటానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేసారు. తమ డిమాండ్ల పరిష్కారం కొరకు మండలానికి చెందిన వీఆర్ఎలు గూడూరులోని తహసిల్‌కార్యాలయం ముందు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం నాటికి 13వ రోజుకు చేరుకున్నాయి. కాగా దీక్షా శిబిరం వద్ద జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వీఆర్ఎలు ఆ తర్వాత వినతిపత్రం ఇచ్చి తమ నిరసన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో నూతన రెవెన్యూ చట్టం ప్రవేశపెట్టిన సందర్భంగా వీఆర్ఎలకు పేస్కేలు వర్తింపజేస్తామని ఇచ్చిన హామీని నేటి వరకు నెరవేర్చలేదని, దీనిని నిరసిస్తూ వీఆర్ఎలు సమ్మె కొనసాగిస్తున్నందున ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో వేడుకున్నట్లు వీఆర్ఎల జెఏసి జిల్లా కోకన్వీనర్ జుంకీలాల్ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ దీక్షా శిబిరాన్ని డిటి నాగరాజుతో పాటు కార్యాలయ సిబ్బంది సందర్శించి తమ సంఘీబావం ప్రకటించారు.



# క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ప్రస్తుత కాలంలో విస్తృతంగా వస్తున్న క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని లోడి జిల్లా కోఆర్డినేటర్ కుసుమ సురేష్ కోరారు. కారితాస్ ఇండియా వారి సౌజన్యంతో అమలు చేస్తున్న స్నేహ హస్తం ప్రాజెక్టులో భాగంగా శనివారం మండలంలోని తీగలవేణి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. వంద రకాలుగా సోకే క్యాన్సర్ మనిషి శరీరంలో ఏ భాగానికైనా రావచ్చని, ఆరోగ్య నియమాలు పాటించడం ద్వారా క్యాన్సర్‌ను నిరోధించవచ్చని అన్నారు. ధూమపానం, మద్యపానం, పొగాకు నమలడం, జంక్‌ఫుడ్ తినడం వంటి అలవాట్లు ఉన్న వారికి క్యాన్సర్ సోకే అవకాశం ఉందన్నారు. క్యాన స్ర్ వ్యాధిని తొలిదశలోనే గుర్తిస్తే దానిని నయం చేయవచ్చున్నారు. క్యాన్సర్ నుండి దూరంగా ఉండేందుకు విద్యార్థులు తమ వంతుగా ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం సాంబయ్య, సంస్థ ప్రతినిధులు కోడి మురళి, కర్ర పిచ్చిరెడ్డి, కోల యశోద పాల్గొన్నారు.3




# పాఠ్యపుస్తకాలు లేకుండా తొలిమెట్టు ఎక్కేదెలా

**గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:**

పాఠశాలలో విద్యార్థులందరికి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు తొలిమెట్టు ఎక్కడమేలా అన్ని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి కొమిరె ఉప్పలయ్య అన్నారు. విద్యాప్రమాణాలు పెంపొందించడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తొలిమెట్టు ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల శాఖ ఆద్వర్యంలో పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తి చేయాలని, ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కావాలంటే ప్రచారానికే పరిమితమవుతున్న మనఊరు మనబడి, తొలిమెట్టు శిక్షణా కార్యక్రమాల కంటే విద్యాబోధనకు కనీస అవసరాలైన పాఠ్యపుస్తకాలను పూర్తిస్థాయిలో అందజేయాలన్నారు. పోస్టుల భర్తిలోపు విద్యావాలింటర్లను నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సన్నబియ్యం అందిస్తామని ఆచరణకు నోచుకోకపోవడంతో సంక్షేమ వసతిగృహాలో వందల సంఖ్యల్లో విద్యార్థులు అస్వస్థకు గురిఅవుతున్నారన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సమానవిద్య, ఉచితవిద్య కొరకు కామన్‌స్కూల్ సిస్టం రావాలని, ప్రజాప్రతినిధులు, ఉన్నతస్థాయి అదికారుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో మనుగడ సాగిస్తాయని లేకుంటే తుదిమెట్టుకు సమీపిస్తాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. పాఠశాలల నిర్వహణకు గ్రాంట్లు విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం అద్యక్ష, కార్యదర్శులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, జి.బాలాజి, కార్యవర్గ సభ్యులు పి.వెంకట్‌రెడ్డి, బి.పార్వతి, పి.సరోజ, తదితరులున్నారు.



# ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తిప్రదాత, తెలంగాణ సిద్దాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా శనివారం బస్టాండ్ సెంటర్‌లోని కాంస్య విగ్రహానికి మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఏఎంసి మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, తెలంగాణ ఉద్యమనాయకులు, టిఆర్ఎస్, టిఆర్ఎస్వి నాయకులతో కలిసి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఆంధ్రవలసవాదుల దోపిడి నుండి తెలంగాణ విముక్తి చెందాలని, రచనల ద్వారా ఉద్యమానికి ముందు వరుసలో ఉండి ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం సిద్దించిందని, జయశంకర్ సార్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తెరాస పట్టణ ప్రసిడెంట్ కోలకుమార్‌గౌడ్, టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి షేక్ యాకూబ్‌పాష, వార్డుసభ్యులు పందుల నారాయణ, పల్లెపంగు నాగరాజు, నాయకులు పాల్త్యికిషన్, పిల్లలమర్రి వీరస్వామి, కోట ఉత్తరయ్య, దశరథ్, ఏసుమల్ల రాజశేఖర్, తదితరులున్నారు.

లక్ష్యం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు జయశంకర్ సార్:

లక్ష్యం కోసం తన జీవితాన్ని రాష్ట్రం కోసం త్యాగం చేసిన మహనుభావుడు ఆచార్య జయశంకర్ సార్ అని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పోచారం సర్పంచ్ భూక్య మోతిలాల్, మండల అధికారులతో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేసిన నాడే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాలి అని సూచించారు. ఎంపిడిఓ రవీందర్‌రావు, పిఆర్ డిఈ అరవింద్‌బాబు, పిఆర్ ఏఈ కిషోర్, ఎపిఎం సత్యనారాయణ, ఏపిఓ సజన్ స్వరూప్, తదితర అధికారులున్నారు.



# నిబంధనలకు అతిక్రమించి విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు

**గార్ల, ఆగష్టు6 ప్రభాతవార్త:**

ప్రభుత్వ అనుమతి పొందిన కంపెనీలకు చెందిన పురుగు మందులను విక్రయాలు జరపాలని, నిబంధనలు అతిక్రమించి విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోబడుతాయని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని పురుగుమందుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈసందర్బంగా స్టాక్‌బోర్డు, స్టాక్‌రిజిష్టర్, ఇన్‌వాయిస్, పిసిలను పరిశీలించి స్టాక్‌రిజిష్టర్, స్టాక్‌బోర్డు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని షాపు యజమానులకు పలు సూచనలు చేశారు. పురుగు మందుల లైసెన్స్‌లో పిసిలు పొందుపరిచిన కంపెనీల మందులను విక్రయించాలన్నారు. గడువుదాటిన మందులను నిల్వచేయరాదని, రైతులకు అమ్మరాదని, ప్రతినెల స్టాక్‌రిపోర్టును మండల వ్యవసాయ అధికారికి పంపించాలని సూచించారు. నిషేదిత కలుపు మందు గ్లైపోసేట్‌ను రైతులకు అమ్మాలని చూస్తే సంబందిత డీలర్ పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# కోపితండాలో వైద్య శిబిరం

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే దిశగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో వైద్య శిబిరాల నిర్వహణ చేపడుతున్నారు. ఇందులో భాగంగా తీగలవేణి పిహెచ్‌సి పరిధిలోని గుండెంగ శివారు కోపితండాలో శనివారం వైద్య శిబిరం నిర్వహించి తండావాసులకు వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా 45 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్యంతో ఉన్న 13 మంది నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు వైద్యాధికారులు తె లిపారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే డెంగీ, మలేరియా, ఫైలేరియా, చికున్‌గున్యా వ్యాధుల నివారణ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కోవిడ్ మళ్లీ వ్యాప్తి చెందుతున్న క్రమంలో ప్రతి ఒక్కరు బూస్టర్‌డోస్ తీసుకోవాలని, మాస్కులు ధిరిస్తూ భౌతికదూరం పాటించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో వెల్‌నెస్‌సెంటర్ వైద్యాధికారి కిరణ్‌కుమార్, హెచ్ఇ కెవిరాజు, హెచ్ఎ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హైస్కూల్‌లో జయశంకర్ జయంతి

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**

ఎస్టీఎస్సీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గూడూరులోని జెడ్పీ బాలుర హైస్కూల్‌లో శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 88వ జయంతి వేడుక నిర వ్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జయశంకర్ తెలంగాణ తొలి, మలి ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్యతో పాటు మేడ వసంత, కడెం రజిత, మోకాళ్ల వెంకన్న, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, రజిత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ చిరస్మరణీయుడు

**మరిపెడ, ఆగస్టు 06, ప్రభాతవార్త:**

నేటి కాలంలోని యువతీ యువకులు ప్రొఫెసర్ జయశంకర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఎంపీపి గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వెలిగెత్తి చాటిచెప్పిన మహానుభావుడు ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీడీవో కేలోత్ ధన్‌సింగ్, ఏపీవో మంగమ్మ, శేషాశయనం, లింగయ్య, ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు.





# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను సాధించాలి

## - జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
ఆచార్య జయశంకర్ ఆశయాల సాధనకోసం మనమంతా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ ఆధ్వర్యంలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహిస్తున్నామని, ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ప్రొఫెసర్ జయశంకర్‌పాత్ర మరువలేనిదని, 1969 ఉద్యమం మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, సీఎం కేసీఆర్‌కు మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పనిచేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య జయశంకర్ తెలుగు, హిందూ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్రం సాధనకోసం తన జీవితాన్నే అంకితం చేశారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధనకోసం మనమంతా సమిష్టిగా కృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు భాస్కర్‌రావు, అబ్దుల్‌హమీద్, జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జయశంకర్ జయంతి వేడుకలు

## - జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

*మహబూబాబాద్, ఆగస్టు 06, ప్రభాతవార్త:*



తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తిప్రధాతగా ప్రజల గుండెల్లో శాశ్వ తంగా నిలిచిపోయిన వ్యక్తి ఆచార్య కొత్త పల్లి జయశంకర్ సార్ అని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకలను పురస్క రించుకొని ఆయన చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడు తూ ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం జయశంకర్ చేసిన నిరంతర కృషిని, ధృఢ సంకల్పాన్ని, రాష్ట్రం ఎప్పటికీ మర్చిపోదని కొనియాడారు. డిఎస్పీ జనార్ధన్ రెడ్డి, నర్సయ్య, లాలుబాబు, పూర్ణచందర్, సురేష్, రవిరాజ్, ఫణీందర్ ఉన్నారు.

# వజ్రోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలి



## - జిల్లా కలెక్టర్ కె. శశాంక

**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
జిల్లాలో స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమం 75 వసంతాలు స్వతంత్ర భారతా వనిగా గౌరవం, జాతీయత పెంపొందించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ప్రజా ప్రతినిధులతో కలిసి ఈ నెల 8 నుండి 22 వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న ముఖ్యమంత్రి హైద్రాబాద్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, 9న జాతీయ జెండాను ప్రతి ఇంటికి చేరవేసే కార్యక్రమం మొదలవుతుందని, 10న వనమహోత్సవం ఫ్రీడం పార్కు కార్యక్రమంలో మొక్కలు నాటాలని, 11న పోలీస్ శాఖ సహాయంతో ఫ్రీడం రన్, 12న జాతీయ సమైక్యత భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రక్షాబంధన్ చేపట్టాలని, 13న జాతీయ పతాకం ప్లకార్డులతో విద్యార్థులు, ఉద్యోగులు, ఇతర సంస్థ సభ్యులు, ర్యాలీలు, 14న జానపద కళాకారుల ప్రదర్శనలు, 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న తెలంగాణ రాష్ట్ర జాతీయ గీతాలాపన, 17న రక్తదాన శిభిరాలు, 18న ఫ్రీడం కప్పు క్రీడా పోటీలు, 19న ఆసుపత్రిలలో పండ్ల పంపిణీ, 20న రంగోలి కార్యక్రమం, 21న ప్రజాప్రతినిధులచే సమావేశాలు, 22న ముగింపు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా అధికారులు రమాదేవి, సన్యాసయ్య, సాయిబాబా, ఎండి. అబ్దుల్ హై, తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌కు పోలీస్ శాఖ సహకరించాలి

## -జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కే.రాధా దేవి

**వరంగల్, ఆగష్టు 06, ప్రభాతవార్త**
జాతీయ లోక్ అదాలత్‌కు పోలీస్ శాఖ సహకారం అవసరమని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్, ప్రధానన్యాయమూర్తి కే.రాధా దేవి అనానరు. ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ అధికారులు, రెవెన్యూ అధికారులు,ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానన్యాయ మూర్తి రాధాదేవిమాట్లాడుతూ జాతీయ రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థల సూచనల మేరకు



ఈ నెల 13న ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కారానికి పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు ఎక్సైజ్ అధికారులు సహకరించా లన్నారు. ఎటువంటి ఒత్తిడిలకు గురిచేయకుండా రాజీమార్గం ద్వారా బాధితుల కేసును పరిష్కరించుకునేలా అందరూ సహాయపడాలని తెలియజేశారు. గతంలో జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, పోలీస్‌కానిస్టేబుల్‌లను అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి న్యాయ సలహా సూచనల కోసం అయిననూ న్యాయసేవా అధికార సంస్థలను ఆశ్రయించి న్యాయ సలహాలు, సూచనలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. కృష్ణమూర్తి, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, హన్మకొండ, టి.జయలక్ష్మి, రెండో అదనపు జిల్లా న్యాయమూర్తి వరంగల్ సి.పావని, చీఫ్ మ్యాజిస్ట్రేట్ బి.శ్రీనివాసులు, వరంగల్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కార్యదర్శి జీవి మహేష్ నాథ్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీవత్స, ఈస్ట్ జోన్ డీసీపీ కే.వెంకటలక్ష్మి, సెంట్రల్ జోన్ డిసిపి ఎన్ అశోక్ కుమార్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, ప్రాసిక్యూటర్లు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై రాతపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త:**
జిల్లాలో ఎస్సై ప్రిలిమినరీ వ్రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు బయోమెట్రిక్ సిస్టింతో పూర్తిగా పారదర్శకంగా పరీక్షలు నిర్వహిచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లు, చుట్టప్రక్కల లౌడ్ స్పీకర్లు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద 500 మీటర్ల వరకు ప్రజలు గుంపుగా ఉండకూడదని, బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు పరీక్షా సమయానికి గంట ముందే కేంద్రానికి రావాలని, శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని సూచించారు. 9 పరీక్షా కేంద్రాలలో 3458 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు నిర్వహిస్తారని, 9 గంటలకే అభ్యర్థు పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.

# నిబంధనలు పాటించని నీటి శుద్ధి కేంద్రాలపై జరిమానా

## -జీడబ్ల్యూఎంసీ హెల్త్ అధికారి డాక్టర్ రాజేష్

**వరంగల్, ఆగష్టు 06, ప్రభాతవార్త**



వరంగల్ మహానగరపాలక సంస్థ పరిధిలోని నీటిశుద్ధీకరణ కేంద్రాలను మున్సిపల్ హెల్త్ అధికారి డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా శివగంగా నీటి శుద్ధీకేంద్రాన్ని సందర్శించి పాటించాల్సిన లైసెన్స్ బిఐఎస్ ఇతర సర్టిఫికేషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కారణంగా రూ. 2వేల జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ప్రతి నీటి శుద్ధీ కేంద్రం, బీఐఎస్ స్టాండర్డ్స్‌తో పాటు అన్ని నిబంధనలు మెడికల్ సర్టిఫికేట్ ఉండేలా చూస్తూ, వాటర్‌ల్యాబ్ ద్వారా నీటి రసాయన పరీక్షలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీరు అందించాలన్నారు. అన్ని నీటి శుద్ధీకరణ కేంద్రాలు నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ ప్రజల ఆరోగ్యానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, ఎస్సై తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే రద్దు

**జనగామ టౌన్, ఆగస్టు6, ప్రభాతవార్త:**
ప్రతీ సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని ఈనెల 8వ తేదీ సోమవారం నాడు తాత్కాలికంగా రద్దుచేసినట్లు జిల్లా కలెక్టర్ శివలింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా అధికా రులు కార్యక్రమాలలో నిమగ్నమైనందున దరఖాస్తులు అందించేందుకు ఎవరూ కలెక్టరేట్ కార్యాలయానికి రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

# రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతకం

**గూడూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త**



తెలంగాణ రైఫిల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానిలో నిర్వహించిన 8వ స్టేట్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొన్న మండలంలోని బందాలగడ్డ తండాకు చెందిన దారావత్ బిచ్చునాయక్ మూడవ స్థానం దక్కించుకొని కాంస్యపతకం సాధించాడు. వృత్తి రీత్యా పోలీస్‌శాఖలో హెడ్‌కానిస్టేబుల్‌గా హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న బిచ్చునాయక్ ఈ పోటీల్లో పాల్గొన్నాడు. ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో నిర్వహించిన స్మాల్‌బోర్ అండ్ షాట్‌గన్ ఈవేంట్ స లోని 50 మీటర్ల రైఫిల్ త్రి పొజిషన్ పురుషుల వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ విభాగంలో పాల్గొ న్న బిచ్చునాయక్ తన ప్రతిభను ప్రదర్శించి కాంస్య పతకం సాధించాడు. కాగా రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని బిచ్చునాయక్ పతకం సాధించడం పట్ల బందాలగడ్డతండా వాసులు హర్షం వ్యక్తం చేసారు.